విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 15 జూన్ 2025 8 పేజీలు

ఖిల్లాపై యోగా సాధకుల థిల్లానా

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): చారిత్రక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన కొండపల్లి ఖిల్లాపై ప్రకృతి రమణీయత మధ్య యోగా సాధకుల థిల్లానా అద్భుతంగా సాగింది. యోగాసనాల శ్వాస లయలతో కొండపల్లి ఖిల్లా పులకించింది. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సారథ్యంలో శనివారం కొండపల్లి కోటపై ప్రత్యేక యోగాసనాల అభ్యసన కార్యక్రమం విజయవంతమైంది. కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీఎన్‌జీజీవో అధ్యక్షులు ఎ.విద్యాసాగర్.. వందలాది స్థానికులు, ఉద్యోగులతో కలిసి యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా మే 21 నుంచి పండగలా ప్రతి గ్రామం, పట్టణంలో యోగ సాధన

- మిగతా 2 లో

పేదలకు అండ ఎర్రజెండా

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నా రు. పాత గుంటూరు 4వ డివిజన్ సీపీఐ శాఖ మహా సభ శనివారం జరిగింది. స్థానిక సీని యర్ నాయకులు రాయల ఏడుకొండలు అధ్యక్షతన ఆ డివి జన్ శాఖ మహాసభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ తన ప్రసంగాన్ని కొన సాగిస్తూ కేంద్రంలో నరేంద్ర మోదీ మూడోసారి అధికా రం లోకి వచ్చి పేద, బడుగు, బల హీన వర్గాలు, కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలం బిస్తున్నారని మండి పడ్డారు. దేశ సంపదను తన మిత్రులైన అం బానీ గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెడు తున్నారన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని నిరుద్యోగ యువ తను మోదీ మోసం చేశారని మండి పడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ పెట్టుబడి దారులకు దాసోహం అనేలా కార్మిక చట్టాలలో మార్పు చేయడానికి చూ స్తుందని, వాటిని కార్మిక సంఘాలన్నీ మరో విప్లవాతకమైన పోరా టానికి సిద్ధమై ప్రతిఘటించాలని కోరారు. రైతులకు గిటుబాటు ధరలు కల్పించకుండా రైతుల నడ్డి విరుస్తున్నారని విమర్శిం చారు. రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాలలో

మిగతా 2 లో

వెల్లువెత్తిన నిరసన దీక్ష

- ఆపరేషన్ బుడమేరుపై పోరుబాట
- పెద్దఎత్తున ఉన్న ఆక్రమణలు తొలగించాలి
- శాశ్వత ప్రాతిపదికన నిర్మాణ పనులు జరగాలి
- సీఎం చంద్రబాబు హామీ తక్షణమే అమలు చేయాలి
- నిరసన దీక్షలో సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

మిగతా 2 లో

విశాలాంధ్ర - విజయవాడ : ఆపరేషన్ బుడమేరు అమలు చేయాలని, చంద్రబాబు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్షకు విశేష స్పందన లభించింది. విజయవాడను అతలాకు తలం చేసిన బుడమేరుపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో ఐక్య కార్యచరణ కమిటీ ఏర్పడి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పలు వురు వక్తలు హెచ్చరించారు. విజయవాడలోని దర్నాచౌక్ వద్ద శనివారం సీపీఐ ఎన్టీఆర్, కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనే పూడి శంకర్ అధ్యక్షతన బుడమేర ప్రక్షాళన చేయాలని, ఆక్రమణ తొలగించాలని భారీ నిరసన దీక్షను చేపట్టారు. ఎన్టీఆర్ సీపీఐ జిల్లా కార్య దర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రధానంగా 50 లక్షల కూసెక్కులతో ప్రవహించే బుడమేరు మూడు జిల్లా లను అతలాకుతలం చేసే పరిస్థితి ఉందన్నారు. కృషనది లో 12లక్షల కూసెక్కులు నీరు బుడమేరు డైవర్సన్ ఛానల్ ఎదరుతన్ని, వెలగలేరు రెగ్యులేటర్ పై 6 అడుగులు కౌవు లూరు, రాయన్నపాడు గుంటుపల్లి, విజయవాడను ముం చేత్తి ఏలూరు అండర్ కెనాల్ ద్వారా కృష్ణా జిల్లాలోని అనేక గ్రామా లను ముంచుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోడం దారుణమని మండిపడ్డారు. సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఎంపీ సంతోకుమార్ మేమంతా సీఎం చంద్రబాబును కలిసినప్పుడు ఆపరేషన్ బుడమేరు చేపడతామని చెప్పారు. ఆక్ర మణలు, పూడికతతలు చేస్తామని చెప్పారు. ఇప్ప టికి ప్రణాలిక లేకుండా ఒక్క పనికూడా చేప్పటక పోవడం బాధకరమన్నారు. రూ 63కోట్లు బడ్జెట్ కేటాయించామని ప్రభుత్వం చెబుతోందని ఈ నిధు లు కేవలం గండ్లు పూడ్చటానికి కూడా సరిపో వన్నారు. బుడమేరు పనులు కోసం ఎటువంటి టెండర్లు పిలవకుండా స్వచ్ఛందగా పనులు జరుగడం చూస్తుంటే కేవలం తాత్కలికమే అని మరల ప్రజలు అవస్థలు పడక తప్పదనిపిస్తోం దన్నారు. ఈ తాత్కాలిక పనులు కూడా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు సొంత పూచిక త్తుతో జరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. అందు వలన కేవలం బుడమేరు సైడ్‌వాల్ నిర్మాణం పనులు మాత్రమే జరుగు

మిగతా 2 లో

బీజేపీ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు

చరమగీతం పాడాలి

విశాలాంధ్ర - వినుకొండ : దేశంలోనూ మన రాష్ట్రంలోనూ బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవ త్సరాలు గడిచినప్పటికిని ఈ దేశానికి మన రాష్ట్రా నికి వరగబెట్టిందేమీ లేదని దేశం యావత్తు అప్పుల ఊబి లో కూరుకొని పోయిందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని విమ ర్శించారు. వినుకొండలో శాఖ మహా సభలు జరుగుతున్న సందర్భం గా శుక్రవారం అజాద్‌నగర్‌లోని కాసికా

డివిజన్, సీతయ్య డివి జన్, శివయ్య డివిజన్, కొమరం భీమ్ డివిజన్, ఝాన్సీ లక్ష్మీ డివిజన్, జహిరుద్దీన్ ఖాన్ డివిజన్‌లలో శాఖా మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా

- మిగతా 2 లో

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం బోర్డ్‌ను పునరుద్ధరించాలి
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. శనివారం విజయవాడ హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో నగర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పార్టీ యూనిట్ 2వ మహాసభ ప్రభుదాసు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జి.కోటేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు కార్మికులను ఉద్యోగులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం బోర్డ్‌ను పునరుద్ధరించాలని తెలి పారు. పది గంటల పని విధానాన్ని రద్దు చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందన్నారు. అనంతరం

- మిగతా 2 లో

విశాలాంధ్ర

మొదటి పేజీ తరువాయి

పేదలకు అండ

విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ నియంతృత్వ విధానాలను ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తక్షణమే సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలు అధికారంలోకి వస్తేనే మోదీ నియంతృత్వ విధానాలకు సమాధి పలికినట్లు అవుతుందని జంగాల అన్నారు. ఆగస్టు 4, 5 తేదీలలో జిల్లా మహాసభలు గుంటూరులో జరగనున్నాయని, అలాగే రాష్ట్ర మహాసభలు ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగరంలో జరగబోతున్నాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల మహాసభలు పూర్తి అయిన తర్వాత సెప్టెంబర్ నెలలో చండీఘర్‌లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని ఆయన తెలిపారు. సీపీఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంవత్సరంలో పార్టీ మహాసభలు జరుపుకోవడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులుపెడుతూ మత విద్వేషాలను రగిలిస్తుందని మండిపడ్డారు. మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే నగర మహాసభ జులై 24వ తేదీన గుంటూరు నగరం శారదాకాలనీలో జరుగుతున్న నేపథ్యంలో మహాసభ జయప్రదం చేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. తొలుత మృతవీరులకు సంతాపాన్ని తెలియజేశారు. పార్టీ కార్యాలయం వద్ద జెండాను జంగాల అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సభలో 4వ డివిజన్ నూతన శాఖ కార్యదర్శిగా రాయల వెంకటేశ్వర్లుతోపాటు నలుగురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, చల్లా మరియదాసు, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

చరమగీతం పాడాలి

మహాసభల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ సీపీఐ జాతీయ సమితి మహా సభల షెడ్యూల్ ప్రకటించిన సందున గ్రామశాఖ నుండి దేశ వ్యాప్తంగా పార్టీ జాతీయ మహాసభలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా కేంద్రంలోని పెద్దలు 2014 ఎన్నికలలో బీజేపి అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రానికి పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తానని, అమరావతిని ఢిల్లీని తలదన్నే రాజధానిని చేస్తానని, వెనుకబడ్డ జిల్లాలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తానని, కడప స్టీల్ ఫ్యాక్టరీ నిర్మిస్తానని, ఆరుకాలం శ్రమించి పంటలు పండించే రైతన్నకు మూడు నల్ల చట్టాలు రద్దుచేసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను చట్టబద్ధత చేస్తానని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చి నమ్మించి మోసం చేసిందని తను అధికారంలోకి వస్తే 100 రోజుల్లో అధిక ధరలు తగ్గిస్తానని దేశం లో సామాన్యుడు వాడుకునే నిత్యావసర సరుకుల ధరలు పెట్రోలు డీజీలు గ్యాస్ మోయలేని అధిక ధరల భారాలు మోపి ప్రజల నడ్డి విరిచారని ఆయ న విమర్శించారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కూకటి వేళ్ళతో పెకలిస్తూ బిజెపి పాలిత రాష్ట్రాలలో నియంతృత్వ పోకడలతో పాలన కొనసాగిస్తున్నారన్నారు. మతోన్మాద పోకడలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజల మాన,ప్రాణాలకు రక్షణ కరువైపోయిందని దళిత మైనారిటీలపై హత్యలు దాడులు నిరంతరం కొనసాగుతు న్నాయని వారి జీవితాలకి భద్రత లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. భారత దేశ స్వాతంత్ర్యానికి కుల మతాల విచక్షణ లేకుండా స్వాతంత్ర్యం కోసం పోరాడి తమ ప్రాణాలర్పించారని అటువంటి ప్రజలపై వివక్షత చూపటం హత్యలు అమానుషాలు కక్షలు కార్పణ్యలతో హత్యకాండతో అమానవీయంగా ప్రవర్తించటం దుర్మార్గమన్నారు. దీనికి రుజువే మణిపూర్ రాష్ట్ర ఘటనలు ఆ రాష్ట్రంలోని అధికారంలో ఉన్న బిజెపి మైటె యులు అనే అధికార పార్టీ తెగవారు అధికారాన్ని అడ్డం పెట్టుకొని మైనారిటీ వర్గీయు లైన కుకీజాతుల వారిని 300 మందిని హతమార్చి మహిళలను వివస్త్రలుగా చేసి బహి రంగంగా ఊరేగించి వారిని అత్యంత దారుణంగా వివస్త్రలుగా చేసి ఊరేగించి వారిని దారుణంగా మానభంగం చేసిన పరిస్థితుల్లో కేంద్రంలోని బిజెపి పెద్దలు పెదవి విప్పి ఇది అన్యాయం అని మాట్లాడలేని పరిస్థితి ఇప్పటికీ కూడా అధికారాన్ని చలాయిస్తూ మైనారిటీ తెగలపై విరుచుకుపడుతున్నారు. కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించి దేశ ప్రజలకు సమ ర్పించిన రాజ్యాంగాన్ని సైతం మెజారిటీ పార్లమెంటు స్థానాలు వస్తే పూర్తిగా మార్చి వేస్తామని బిజెపి పెద్దలు అంటున్నారు. ఈ నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ మతసామరస్యం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం కంకణబద్ధులై పోరా టాలకు ముందుకు రావాలని కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ మాజీ వైస్ చైర్మన్ సంగ్రపాటి సైదా, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము తదితరులు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపా యలు ఇవ్వాలని వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లను వెంటనే అర్హులైన వారికి మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు రాయబారం వందనం, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి,కె. మల్లికార్జున, షేక్ మస్తాన్, సోడాల సాంబయ్య, జల్లి వెంకటేశ్వర్లు, రమణ, కాశమ్మ , జల్లి పద్మ, గోవిందమ్మమ, మరి యమ్మ, వెంకటయ్య రాములు, ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన

(మొదటిపేజీతరువాయి)

తున్నాయని అన్నారు. చంద్రబాబు చెప్పినట్లు ఆపరేషన్ బుడమేరు పనులు జరగటంలేదని శాశ్వత ప్రాతిపదికపై పనుల జరగకపోతే తీవ్ర నష్టం వస్తోందన్నారు. రాబోవు రోజుల్లో మరల విజయవాడ , ఇతర ప్రాంతాలు వరద ముంపుకు గురై అవకాశం ఉందని, తప్పనిసరిగా ఆపరేషన్ బుడమేరు తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడి పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ నగరం, విమానాశ్రయాలు పేరుతో కాలయాపన చేయడం సరికాదని, విజయవాడ, కృష్ణాజిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని హితవు పలికారు. కేవలం అమరావతినే అభివృద్ధి చేయడం వలన రాజధాని దిగువన ఉన్న ప్రాంతాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు గత ప్రభుత్వాలు వైఫల్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు కేవలం నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. నష్ట నివారణకు శాశ్వత పరిష్కారాలు చూపించక పోడం దురదృష్టకరమన్నారు. బుడమేరుపై పెద్దఎత్తున ఉన్న ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని డిమాండ్ చేశారు. బుడమేరు ముంపుతో నగరం అతలాకుతలం అయిన పరిస్థితి సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు నెలలు గడుస్తున్న అమలు చేయక పోవడం దారుణమన్నారు. తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు సీనియర్ నాయకులు పటి ప్రసాద్, సీపీఎం నాయకులు భూపతి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్ర కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ గంగాధర్, సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, పార్టీ నాయకురాలు టి పద్మ, ప్రజాసామ్య పరిరక్షణ సమితి నాయకులు హరికృష్ణ, మున్సిపల్ కాంట్రాక్టు ఇంజనీరు ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు జయపాల్, కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ముక్కాముల ఉమామహేశ్వరరావు, గుత్తికొండ రాము, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చీలుకుర్తి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు షేక్ సుభానీ, మధు, సీపీఐ పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, కొట్టు రమణరావు, మూలి సాంబశివరావు, కవి భాస్కరరావు, అప్పరబోతు రాము, నగర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఓర్సు భారతి, చింతాడ పార్వతి, దుగ్గిరాల సీతారామమ్మ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం సాయికుమార్, ఏఐటీయుసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, ప్రజా నాట్యమండలి నాయకులు షేక్ నజీర్, సురిబాబు, ఆర్ పిచ్చియ్య, ఎస్‌కె భాషా, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంక గోవిందరాజులు తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

(మొదటిపేజీతరువాయి)

ఈ మహాసభలో కార్యదర్శిగా రామస్వామి, సహాయ కార్యదర్శిగా తిరుపతయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహా సభలో సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నగర ఏఐటీయూసీ కార్యదర్శి మూలి సాంబశివరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ కార్యదర్శి సిహెచ్.వి. రమణ, అధ్యక్షులు పలుపులేటి కోటేశ్వరరావు, కోశాధికారి శ్రీనివాస రావు, సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర - విజయ వాడ (క్రైం): విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ. రాజశేఖర బాబు ఆదేశాల మేరకు శనివారం విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద సత్యనారా యణపురం పోలీసుల వాహ నాలను విస్తృతంగా తనఖీ చే శారు. సీఐ లక్ష్మీ నారాయణ తన సిబ్బంది కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చారు. గంజాయి, మత్తుపదార్థాలు ఇతర ప్రాంతాల మధ్యం రవాణా కాకుండా తనిఖీ చేశారు. అతివేగంగా ప్రయాణించే వాహన దారులను, శబ్ద కాలుష్యాన్ని సృష్టించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగిన వాహనాలు, హెల్మెట్ ఖచ్చితంగా ధరిం చాలని వాహనాదారులను సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అలాగే నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలను తనిఖీలు చేసి, హెల్మెట్, రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు షబ్బీర్, సౌజన్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకులపై దాడికి నిరసనగా

28న చలో తెనాలి

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్): డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు పాలన చేయాలి నేడు రాష్ట్రంలో అందుకు విరుద్ధమైన పాలన చేస్తూ దళితులపై పోలీసుల వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గం అందుక నిరర్శన గత నెల 26న తెనాలి లో దళిత యువకులపై తాలిబనులు మాదిరిగా పోలీస్ దాడి చేయటం దారుణం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దాడిని నిరసిస్తూ ఈనెల 28న చలో తెనాలి పిలుపునిస్తున్నట్లు దళిత ప్రజా సంఘాల నాయకులు తీర్మానం చేశారు. శని వారం విజయవాడ ప్రెస్‌క్లబ్లో దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ఫాన్సిస్ రాజు మాట్లాడుతూ తెనాలిలో పోలీసు అధికారులు ప్రోత్సాహంతో కొంతమంది పోలీసులు గంజాయి వ్యాపారం చేస్తున్నారని అందుకు చెడు వ్యసనాలకు గురి అయిన కొంతమందిని వాడుకుంటూ పోలీస్ మామూళ్ల వసూలు చేస్తున్నారన్నారు. అలాగే రెండు నెలల క్రితం తెనాలి అయితనగర్‌లో అంబేద్కర్ విగ్ర హం తొలగించే విషయంలో పోలీస్ అధికారులకు స్థానిక దళితులకు మధ్య వివాదం ఉందన్నారు. తెనాలి స్థానిక శాసనసభ్యుడు, మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రోత్స లంతోనే తెనాలి దళిత యువకులపై గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు 2 టౌన్ సీఐ రాములు నాయక్ 3 టౌన్ సీఐ రమేష్ బాబు లు దాడి చేశారన్నారు. పోలీసులు కొడితే తప్పే ముంది అన్న హోం మంత్రి అనిత వ్యాఖ్యలు చట్టా నికి రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు. టిడిపి ప్రభు త్వంలో చీఫ్ ఇంటెలిజెన్స్‌గా అధికారిగా పనిచేసిన ఏబి వెంకటేశ్వరరావు కూడా పోలీసులు పబ్లిక్ ప్లేస్ లో కొట్టడం నేరమని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని మాట్లాడిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిగణలోకి తీసుకోవాలన్నారు. తెనాలి యువకుల పోలీసు దాష్టీకంపై సమగ్ర విచారణ చేసేందుకు సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ జరపాలని సమావేశం డిమాండ్ చేసింది. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్య దర్శి బుట్టి రాయప్ప రాయప్ప మాట్లాడుతూ తెనాలి పోలీసులు చట్ట పరిధి ఉల్లంఘించి దుర్మా ర్గంగా యువకులను హింసించారని ప్రజల దృష్టి మరల్చేందుకు వారిని గంజాయి దారులుగా, రౌడీలుగా చిత్రిస్తున్నారని అన్నారు. దళితులపై రెండునెలల కాలంలోనే దాడులు విపరీతంగా జరిగాయని, పైగా దళితుల వెలివేతలు డిప్యూటీ సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలో జరిగినా పట్టించు కునే తీరిక ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కుల వివక్షత రూపు మాపేందుకు, రాజ్యాంగ పరిరక్షణ కొరకు చిత్తశుద్ధితో చర్చలు తీసుకొనే విధంగా కార్యాచరణ రూపొందించు కోవాలని దళిత సంఘాలకు పిలుపు నిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్,ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై కూడా రౌడీషీట్ ఉందన్నారు. ఒంగోలులో రౌడీ షీటర్ ముప్పవరపు వీరయ్య చౌదరి పాడే మోసి పరామర్శించిన చంద్రబాబు నాయుడు తెనాలి యువకులను రౌడీలు అంటే హాస్యాస్పదమన్నారు. కావున పై డిమాండ్ల సాధనకై తెనాలి దళిత మైనారిటీ యువకులపై పోలీసు దాష్టీకాన్ని నిరసిస్తూ ఈ నెల 28వ తేదీన చలో తెనాలి పిలుపును జయప్రదం చేయాలని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో దళిత పరిరక్షణ సమితి అధ్యక్షులు నేలం నాగేంద్రరావు,కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, కోడి కత్తి శ్రీను కేసు న్యాయవాది సలీం, వివిధ సంఘాల నాయకులు పేరూరి మురళి కుమార్ రమణకుమారి,తుల్లిబిల్లి అశోక్ బాబు నల్లపు నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం అధ్యక్షుడిగా చినబాబు

విశాలాంధ్ర - బంటుమిల్లి : కృష్ణా జిల్లా బిసి సంఘం అధ్యక్షులుగా పేపేటి వీరబాబు నియామకం పై కృష్ణాజిల్లా బిసి నాయకులు హర్షం వ్యక్తంచేశారు . రాజ్యసభ సభ్యులు ,నేష నల్ బిసి సంఘం నాయకులు ఆర్ కృష్ణయ్య చేతులమీదుగా కృష్ణాజిల్లా బిసి సంఘాధ్యక్షులుగా పేపేటి వీరబాబును నియ మిస్తూ ఆమోదం తెలిపిన నియామకపత్రాన్ని శనివారం అం దజేసారు. ఈ సందర్భంగ పేపేటి వీరబాబు మాట్లడుతూ నాపై నమ్మకంతో ఇంతటి భాధ్యతను అప్పగించిన రాజ్యసభ సభ్యులు, నేషనల్ బిసి సంఘం నాయకులు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. వీరబాబును బిసి నాయకులు కందుల నాగేశ్వ రరావు, మన్నే బుజ్జి, జొన్నలగడ్డ పాండురంగరావు ,తదిత రులు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు.

ఆర్కెను సత్కరించిన రెడ్‌క్రాస్ సభ్యులు

విశాలాంధ్ర - గుడివాడ : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా అత్యధిక రక్త దాత అవార్డు అందు కున్న సామాజికవేత్త బిజెపి పట్టణాధ్యక్షుడు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె)ను ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు రక్తదాత అవార్డును అందజేశారు. శనివారం గుడ్లవల్లేరు ఫార్మసి కాల శాలలో ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా ఇండి యన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా అత్యధిక రక్తదానం చేసిన సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె)కు కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారి సి.కె.చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా రక్తదాత అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ అవార్డు అందజేసిన జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావుకి, ఇండియన్ రెడ్ క్రాస్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సెక్రెటరీ భవిరి శంకర్నాథ్, గుడ్లవల్లేరు తాహ శీల్దార్ లోకరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మొవ్వ సిడిపిఓగాప్రసన్న విశ్వనాథ్

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓగా ఎస్. ప్రసన్న విశ్వనాథ్ బాధ్యతలు చేపట్టారు. కృష్ణా జిల్లాలోని మొవ్వ ప్రాజెక్టుకు సాధారణ బదిలీలలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ప్రాజెక్టు నుంచి ఆమె బదిలీపై విచ్చేశారు. గత సంవత్సర కాలం పైగా ఇంచార్జి సిడిపిఓ డి సుధారాణి పాలనలో కొనసాగిన ఈ ప్రాజె క్టుకు రెగ్యులర్. సిడిపిఓగావిచ్చేసిన ఈమెను సెక్టా ర్ సూపర్వైజర్స్ ఏనుగు పుణ్యవతి, ఏఎస్ కళ్యాణి, వి రత్న మాల, టి రమా నాగమణి, జె విశ్రాంతమ్మ, పి రాజరాజే శ్వరి, సీనియర్ అసిస్టెంట్ మధుబాబు, డీఈవో రవిశంకర్ అభినందించారు. మొవ్వ సిడిపిఓ కార్యాలయ సీనియర్ అ సిస్టెంట్ పి రాధాకృష్ణ బదిలీ అయ్యారు. అలాగే మొవ్వ మండ లం నిడుమోలు సెక్టార్ సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా పామర్రు సిడిపిఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కాగా అవనిగడ్డ ప్రాజెక్టు నుంచి సూపర్వైజర్లు పి రాజరాజేశ్వరి,వి. రత్నమాల బదిలీపై మొవ్వ ప్రాజెక్టుకు విచ్చేశారు.

సెలవుదినాలలో ప్రవేట్ పాఠశాలలు

విశాలాంధ్ర - గన్నవరం : సెలవు దినాల్లో కూడా విద్యా ర్థులకు సెలవులు ఇవ్వకుండా తరగ తులు నిర్వహిస్తున్న నారాయణ, కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు ఏఐఎస్ఎఫ్ నాయకత్వం వెళ్లి సెలవులు ఇప్పిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గన్నవరం నియోజక వర్గం అధ్యక్ష కార్యదర్శులు వి.జి. ధీరజ్(సిద్దు), హుస్సేన్, నాయకులు మణికంఠ, జీవన్, ఉదయ్ పాల్గొన్నారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : యోగాకు విశేష ప్రాచుర్యం కల్పించేందుకు విజయ వాడ నగరంలోని 10వ డివిజన్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. జూన్ 21న నిర్వహించనున్న అంతర్జా తీయ యోగా దినోత్సవం సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా సందర్భంగా నగరపాలక సంస్థ వివిధ విభా గాల ఆధ్వర్యంలో గత నెల 21 నుంచి ఈనెల 21 వరకు నగర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. దీనిలో భాగంగా 10వ డివిజన్ శానిటే షన్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక పన్‌టౌన్ క్లబ్‌లో శనివారం యోగాసన కార్యక్రమాలు నిర్వహించారు. 10వ డివిజన్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ తంగెళ్లమూడు వీరరాఘవయ్య ప్రజలతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ షమ్మీ, ప్రత్యేకాధికారి సలీమ్, ఎస్ ఎస్ ఎం.రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజూ యోగాను అభ్యసించి శారీ రక, మానసిక ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఒకవేళ ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వైద్యుని చికిత్సకు తోడు కొన్ని రకాల యోగాసనాలు, ధ్యానం తోడైతే తొందరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుంద న్నారు. ఈ నెల 21న 5లక్షల మందితో విశాఖలో జరుగునున్న యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారంటే యోగా ఎంత ప్రాధాన్యతను సంతరించుకుందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటే షన్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న కేబుల్, ఇంటర్నెట్, వైర్లును తొలగించండి

నగరపాలక కమిషనర్ ధ్యాన చంద్ర

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : నగరంలో కేబుల్, ఇంట ర్నెట్, ప్రమాదకరంగా ఉన్న అవసరం లేని, వాడని వైర్లను క్రమబద్ధీకరించి, ఒక వారం రోజుల్లోగా తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అధికారులను ఆదేశించారు. నగర సుందరీ కరణలో భాగంగా అవసరం లేని వాడని కేబుల్ ఇంట ర్నెట్ లేదా ఇతర వైర్లు ప్రజల భద్రతకు ప్రమాదక రంగా ఉండే పరిస్థితి కనిపిస్తే వెంటనే తొలగించాలన్నారు. ఇందుకు అవస రమైన నిబంద నలు కేబుల్ ఆపరేటర్లు, వాటి నిర్వాహకులు అమలు చేయక పోతే వారం తర్వాత నగర పాలక సంస్థ అధికారులు స్వయంగా రంగంలోకి దిగి తగిన చర్యలు తీసుకుంటా రని హెచ్చరించారు. పౌరులు, కేబుల్ ఆపరేటర్లు అందరూ ఈ విషయాన్ని గమనించి, సమ ర్థవంతంగా సహకరించాలని, నగర సుందరీక రణలో భాగస్వాములు కావాలని కోరారు.

గుండేరు లిఫ్ట్ నుంచి సాగునీటి విడుదల ప్రారంభం

విశాలాంధ్ర - ఘంటసాల : మండల పరిధిలోని దాలిపర్రు రోడ్డులోని గుండేరు మేజర్ డ్రైనేజీ వద్ద ఉన్న ఎత్తిపోతల పథకం ద్వారా నాలుగు మోటార్లతో లంకపల్లి బ్రాంచ్ కాలువలోకి సాగునీరు ఎత్తిపోతల కార్యక్రమాన్ని గుండేరు లిఫ్ట్ ద్వారా సాగునీటి సరఫరాను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభిం చారు. భీమనది ఛానల్ చివరి ఆయకట్టులో ఉన్న చల్లపల్లి, ఘంటసాల మండ లాల పరిధిలో ఉన్న దాలిపర్రు, యండకుదురు, పూష దం, మాజేరు, లంకపల్లి గ్రామాల్లో ఉన్న 3,500 ఎకరా లకు దాలిపర్రుకు ఇరువైపులా గుండేరు మేజర్ డ్రైనేజీ పక్కన ఏర్పాటు చేసిన రెండు లిఫ్ట్ ఇరిగే షన్ ప్రాజెక్టుల ద్వారా యండకుదురు, లంకపల్లి బ్రాంచ్ కాలువ ల్లోకి గుండేరు నీటిని ఎత్తిపోసి సాగునీటిని అందిస్తు న్నారు. ఈ సందర్భంగా అయినంపూడి డ్రైనేజీ గుం డేరు మేజర్ డ్రైనేజీలో కలిసే ప్రాంతంలో సముద్రపు ఉప్పు నీరు అడ్డు కునేందుకు నిర్మాణం చేపట్టాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వర రావు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెం కట రామ కృష్ణ, ఘం టసాల డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, కోసూ రు డీసీ వైస్ చైర్మన్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పరిసే చలపతిరావు, పూష దం సర్పంచ్ అం కం మారుతీరావు, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్య క్షులు దిరిశం వెంకట్రావ్, నాయకులు వీరమాచినేని భవాని ప్రసాద్, మిక్కిలినేని మధు, కొమ్మారెడ్డి లీలాకృష్ణ, బండి పరాత్పరరావు, బొనం బాలరాజు, దోనేపూడి బుజ్జి, తుమ్మలగుంట గోపాలకృష్ణ, ఇరిగేషన్ శాఖ మచిలీ పట్టణం సబ్ డివిజన్ డీఈఈ వింజరపు అపర్ణ, ఏఈఈ టి.వీరాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు మట్టి మాఫియాకు వర్తించవా..?

విశాలాంధ్ర - అవనిగడ్డ : అవనిగడ్డ నియోజక వర్గంలోని నాగాయలంక మండలంలో రెవిన్యూ వారి సాక్షిగా జోరుగా అక్రమ బుసకమట్టి తోలకాలు. నాగా యలంక మండలం గణేశ్వరం గ్రామ శివారు పుల్లయగారి దిబ్బ నుండి అక్రమ బసకమట్టి ఎదేచ్ఛగా తరలింపు జరుగుతుంది. జేసీబీ మిషన్ సాయంతో టిప్పర్లు నింపి అక్రమంగా బుసక మట్టి తొలకాలు జరువుతుంటే రెవెన్యూ అధికారులు, కలెక్టర్ చెప్పినా మామూలు మత్తులో పడి అక్రమాలకు సహకరిస్తు న్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు నాగాలంక రెవెన్యూ వారికి కనీసం పట్టనట్టు వ్యవహరించడం ఉన్నతాధికారుల ఆదేశా లపై ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. వర్షా కాలం అధిక లోడుతో టిప్పర్లు తిరిగితే ఉన్న రోడ్లు కాస్త గోతులు పడి నాశనం అవుతాయని ఆందోళన చెందుతున్న స్థానికులు. ఇప్పటికైనా నాగాయలంక రెవెన్యూ వారు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరి స్తారా మాఫియాకు సహకరిస్తారా వేచి చూడాలి.

నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - అవనిగడ్డ : నేడు ఏపీ ట్రాన్స్కో వారి 400 కె.వి వేమగిరి - సత్తెనపల్లి వీజి లైన్ నుండి ప్రతిపాదిత 400/220 కెవి ఎస్ ఎస్ గుడివాడ వరకు 400కేవి వీవీజ కొత్త ట్రాన్స్మిషన్ లైన్ స్ట్రింగింగ్ పనులు చేయవలసి ఉన్నది. ఆ పనిలో భాగంగా గుడివాడలోని 220కేవీ విద్యుత్ ఉపకేంద్రములో నున్న - గుడివాడ 1 2 ట్రాన్స్మిషన్ లైన్స్ విద్యుత్ సరఫరాని తాత్కాలికంగా ఆపివే యడం జరుగుతుంది. అవనిగడ్డ లోని 132 కెవి విద్యుత్ ఉప కేంద్రం , మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి కృష్ణ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు అందరూ ఈ విషయం గమనించి సహకరించవల సిందిగా కోరారు. అవనిగడ్డ మండలంలో ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 వరకు విద్యుత్ సరఫ రా అంతరాయానికి సహకరించాలని కోరారు.

గంజాయి తరలిస్తున్న యువకుడు అరెస్టు

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: ఒరిస్సా రాష్ట్రం నుంచి మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిం చేందుకు గంజాయి తరలిస్తున్న యువకుడు విస్సన్నపేటలో అధికారులకు పట్టు బడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విస్సన్నపేట పుట్రేల రోడ్డులోని ఆర్సీయం చర్చి సమీపంలో నివసించే ఆత్మూరి ప్రిన్స్ అనే యువకుడు ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయి తీసుకొచ్చి ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విక్రయాలు చేస్తున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిఘా ఏర్పాటు చేయగా, తాజాగా వివిధ ప్రాంతాలకు పంపిణీ చేసేందుకు గంజాయిని విస్సన్నపేట తీసుకురావటంతో రెవిన్యూ, పోలీసు అధికారులు వలపన్ని పట్టుకున్నారు. నిందితుని వద్ద నుంచి 1,440 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తిరు వూరు సీఐ గిరిబాబు, తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎస్ఐ జి.రామకృష్ణ సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు.

పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

విశాలాంధ్ర - అవనిగడ్డ : పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 11వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 21మందికి రూ.38,92,386లను చెక్కుల ద్వారా అందచేశారు. పది విడతల్లో 334మందికి రూ.2,25,37,424లు ఆర్ధిక సహాయం చేసినట్లు వివరిం చారు. వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం కోరుతూ పేదలు పంపే దరఖాస్తులకు సాధ్య మైనంత వేగంగా సహాయం మంజూరు చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుకు లబ్దిదారుల తరపున ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

అక్రమ మట్టి తవ్వకాలపై రెవెన్యూ కొరడా

విశాలాంధ్ర - కోడూరు : మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలి స్తున్న మూడు ట్రాక్టర్లను, ఒక జెసిబిని స్వాధీనం చెసుకున్నట్లు ఇన్చార్జ్ తహశీల్దార్ జలగం సౌజన్య కిరణ్మయి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోడూరు మండల వ్యాప్తంగా అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. స్వాధీనం చెసుకున్న 3 ట్రాక్టర్లు, జెసిబికి రూ.19 వేల జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. మొదటి సారిగా జరిమాని విధించి హెచ్చరించామని రెండవ సారి అదే తప్పు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వితంతు పెన్షన్ కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వమండలానికి మంజూరైన స్పౌజ్(వితంతు) పెన్షన్ కోసంలబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. 2023 డిసెంబర్ నుంచి 2024 అక్టోబర్ నెలలోపు వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటున్న భర్తచనిపోతేవారిస్థానంలో పెన్షనుదారునిభార్యకు పెన్షన్ ఇవ్వడానికి తాజాగా కూటమిప్రభుత్వంఆదేశాలు జారీచేయటంతో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు సంబంధించిన సమాచారం గ్రామాలలో సేకరించారు. మండలంలో ఆ సమయంలో చనిపోయిన వారిలో91మందినిఅర్హులుగా గుర్తించారు. వీరికి జూన్ నెల ఒకటవ తారీఖున మిగిలిన పెన్షన్లతోపాటుఅందజేస్తామని తొలుత ప్రకటించినా తర్వాత జూన్ 12వ తారీకు నాటికి కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి సంవత్సరం నిండిన సందర్భంగా నిర్వహించేవిజయోత్సవాల సందర్భంగాఆరోజు(12వ తారీకు గురువారం)న అందజేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే అదే రోజున శాసనసభ్యులు అందరూ "సుపరిపాలన స్వర్ణ ఆంధ్ర ప్రోగ్రాం "సందర్భంగా విజయవాడలో నిర్వహించిన వేడుకలలోపాల్గొనడానికి తరలివెళ్ళటంతో స్పౌజ్ ఫంక్షన్స్ పంపిణీ తాత్కాలికంగా వాయిదావేస్తూ పంపిణీకి తదుపరి తారీకు ప్రకటిస్తామని ఆదేశాలు జారీచేశారు. దీనికి తగ్గట్టుగానే బ్యాంకులలో 11 వతారీకుపెన్షనునగదు జమచేస్తామని ఉత్తర్వులు వచ్చినా ఖాతాలలో జమ పడలేదు. ఈ దశలో ఎంపికైన వితంతువులు పెంక్షనుకోసం ఎదురు చూస్తున్నట్లు సమాచారం .

సీఎంఆర్‌ఫండ్ పేదలకు వరం

విశాలాంధ్ర - గన్నవరం : ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి లను ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు రోగులకు అందజేశారు. గన్నవరం మండలం బుద్ధవరం గ్రామస్తులు భువనేశ్వరి పలగాని రూ. 3. 50 లక్షలు, కొండపావులూరు గ్రామానికి చెందిన కూచిపూడి కోటేశ్వరమ్మ కు రూ.2 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఎల్ వో సి లను శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ అందజేశారు. వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సాయం లభించేలా కృషిచేసిన యార్లగడ్డకు రోగుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి : చలసాని

విశాలాంధ్ర - పెదన : పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని విజయ మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజ నేయులు అన్నారు. ఈ మేర కు శనివారం పట్టణంలో విజయ పాల కేంద్రాన్ని సందర్శించారు. పాల కేంద్రం ప్రెసిడెంట్ అబ్బుల్ ఖయ్యూం (హన్ను)తో కలిసి పాడి రైతులు ఎదు ర్కొంటున్న సమస్యలపై రైతులతో సమీక్ష నిర్వహించి రైతులు పడుతున్న ఇబ్బం దులను వాటిని పరిష్కరించే మార్గాలపై చర్చించారు . ఈ సందర్భంగా చల సాని మాట్లాడుతూ రైతుల నుంచి పాలసేకరణ ప్రక్రియ మరింత మెరుగు పరచాలని ఆయన సూచించారు. రైతులందరూ పాడి రైతులకు అందించే సబ్సి డీలను సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలి అన్నారు. ఈ సమీక్షలో పెదన జడ్పిటిసి అర్జా. వెంకట్ నగేష్ రైతులు పాల్గొన్నారు

టీడీపీ తీర్థం పుచ్చుకున్న మహేశ్వరపురం సర్పంచ్ రాజు

విశాలాంధ్ర - పెద పారుపూడి : మండలం లోని మహేశ్వరపురం వైసీపీ సర్పంచ్ జువ్వన పూడి రాజు పామర్రు తెలుగుదేశం కార్యాలయం లో టిడిపి తీర్థం పుచ్చుకున్నట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఒక ప్రక టనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ గతంలో వైసిపి సర్పంచ్‌గా ఉన్న రాజును మండల పార్టీ ఆదేశాల మేరకు పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా పార్టీ కండవాను కప్పి సాదరంగా ఆహ్వానించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : సచివాలయ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణం దృష్టిపెట్టి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నామని సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు తెలిపారు. శని వారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి సమావేశం నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై చరించంచారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రతినిధులు జి జోసెఫ్ కిషోర్, టి కోటేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు, సర్వీస్ నిబంధనలు, స్పష్టమైన జాబ్ చార్టు అమలు, ప్రమోషన్లు అంతర్ జిల్లా బదిలీలు, సొంత మండలం లో ఉద్యోగం చేసుకుని వెసులుబాటు కల్పిం చాలనే డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. జూలై 12వ తేదీన విజయవాడలో జరుపుకునే మొట్టమొదటి పదివేల ఉద్యోగులతో ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయాలని గ్రామవార్డు సచివాలయం ఉద్యో గులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే స్వర్ణాంధ్ర 2047లో సచివాలయ ఉద్యోగులందరినీ భాగస్వామిగా చేయాలని మా సహకారాన్ని ప్రభుత్వం అందజేస్తానని సభ ముఖంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగ సంఘాల ప్రతి నిధులు జి జోసెఫ్ కిషోర్, టి కోటేశ్వరరావు, టి ప్రభాకర్, వి శ్రీనివాస్, ఎం రాజ్యలక్ష్మి, టి దుర్గ ప్రసాద్, పి నరసింహారావు, అప్పికట్ల కిషోర్, కె వి రాజేష్ బాబు, కెఎస్ఆర్ వెస్లీ, జయకర్, మహబూబ్ బాషా, అనుషా, అనురాధ, షణ్ముక్, పి రాజు, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, రాజు, మజీమున్నిసా, తిరుమున్నిసా, సత్యనారాయణ, మొజెస్ పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు

విశాలాంధ్ర- చల్లపల్లి : కమ్యూనిస్టు పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని నిమ్మగడ్డ గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యకత ఎంతో ఉందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి, యువత ప్రాధాన్యత కలగాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగం గా యువకులను నూతన నాయకులుగా ఎన్నుకోన్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, ఆనాడు సాగిన లంక భూమి పోరాటంలో నేటికీ అనేక మంది పేదలు భూములు సొంతం చేసుకోగలిగారని పేర్కొన్నారు. ప్రజా పక్షా న పోరాడే కమ్యూనిస్టు పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. నిమ్మగడ్డ గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా బడుగు ధర్మ తేజ, సహాయ కార్యదర్శు లుగా కంచర్ల అశ్విన్ కుమార్, ఆరిగె శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11 మంది సభ్యులతో ఏర్పాటైన నూతన శాఖకు ఆహ్వానితులుగా మాలెంపాటి కోటేశ్వరరావు, ఆరిగే కృష్ణ, మద్దాల రంగారావులు ఎన్నికయ్యారు.

పేర్నినాని వ్యాఖ్యలకు

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఖండన

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : మూడు రోజుల క్రితం పేర్ని నాని తన పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర వద్ద అధికారిక పిఏగా పని చేస్తున్న టి. శివరామకృష్ణ పై మాజీ మంత్రి పేర్నినాని నిరాధారమైన అవినీతి ఆరోపణలతో పాటు వ్యక్తిగత దూషణలు చేయడం అనుచితమని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. రెవెన్యూ ఉద్యోగులపై మాజీ మంత్రి పేర్ని నావి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ తీవ్రంగా ఖండిం చింది. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటారని, నిబంధనల మేరకు నడుచుకుంటారన్నారు. రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వర్తిస్తారన్నారు. రాజకీయ నాయకులు ఉద్యోగులపై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని, పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోన ఆంజనేయ కుమార్, జిల్లా అధ్యక్షులు సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్, కార్యదర్శి ఎం. శ్యామ్ నాథ్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సత్యన్నారాయణ డివిజన్ అసోసియేట్ అధ్యక్షులు శేఖర్ ఖండించారు.

'హెల్తీ మ్యాన్-హ్యాపీ ఫాదర్'

క్యాంపెయిన్ ప్రారంభించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ

విశాలాంధ్ర - విజయవాడ : భారతదేశంలో ప్రముఖ ఫెర్టిలిటీ చెయిన్ అయిన ఒయాసిస్ ఫెర్టిలిటీ 'ఒయాసిస్ జనని యాత్ర' క్యాంపెయిన్ విజయవంతంగా ముగించుకున్న తర్వాత, వంధ్యత్వం, అందుబాటులో ఉన్న చికిత్స ఎంపికల గురించి 'అవగాహన పెంపొందించడం' పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తోంది. ఫాదర్స్ డే సందర్భంగా "హ్యాపీ ఫాదర్స్-టు-బి డే" అనే మరో ప్రత్యేకమైన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. "హెల్తీ మ్యాన్- హ్యాపీ ఫాదర్" అనే థీమ్‌తో మగవారిలో వంధ్యత్వ సమస్యల గురించి అవగాహన కల్పించడం, సంతానం పొందడంలో మగవారి పాత్ర ఎంత ఉందో తెలియచేయడం ఈ కార్యక్రమ లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాములుతో పాటు ట్రాఫిక్ పోలీస్ శాఖ నుండి 50 మంది సిబ్బంది, ఒయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు, ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎమ్, ఒయాసిస్ ఫెర్టిలిటీ సీఈఓ శ్రీ పుష్ప రాజ్ షెనాయ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బొమ్మలు, స్వీట్లు, బట్టలు పంపిణీ చేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - మచిలీపట్నం : సీపీఐ ఆధ్వర్యంలో దేశయ పేట వార్డు ప్రాంతంలో ఉన్న ఎస్టీల పిల్లలకు బొమ్మలను, పెద్దలకు బట్టల తో పాటు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం శనివారం రెండో రోజుకి చేరింది.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు, సీనియర్ నాయకురాలు దేవా భక్తుని నిర్మల, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, యర్రం శెట్టి ఈశ్వరరావు, బొమ్మిడి వెంకటేశ్వర వర్మ, నాగిడి భాస్కర్ పాల్గొన్నారు.

చిన్నప్పటి నుండే పిల్లలో క్రమశిక్షణ అవసరం : డిఆర్ఎం

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : చిన్నప్పటి నుండే పిల్లల విద్య,ఆటలతో పాటు వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో కృషి, క్రమశిక్షణ ప్రాముఖ్యత ఇవ్వాలని డివిజనల్ రైల్వే మేనేజర్, ఎస్సీఆర్ఎస్ఏ అధ్యక్షులు నరేంద్ర ఎ. పాటిల్ సూచించారు. విజయవాడ డివిజన్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ (ఎస్సీఆర్ ఎస్ఏ) ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 16 ఏళ్ల లోపు పిల్లల కోసం సమ్మర్ క్యాంప్‌ను రైల్వే స్టేడియంలో శనివారం ఉత్సాహభరితంగా ముగింపు కార్యక్రమం జరిపారు. మే 10 నుండి జూన్ 14 వరకు 28 రోజుల పాటు నిర్వహించిన ఈ శిబిరం లో తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు. డిఆర్ఎం మాట్లాడుతూ చిన్నప్పటి నుండే పిల్లల వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో కృషి, క్రమశిక్షణ ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. కేవలం అథ్లెటిక్ శిక్షణ మాత్రమే కాకుండా సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న వేసవి శిబిరం నిర్వహించామన్నారు. 28 రోజుల షెడ్యూల్‌లో పాల్గొన్న 116 మందికి ప్రతిరోజూ ప్రోటీన్-రిచ్ డైట్‌లు,రిఫ్రెష్‌మెంట్‌లను అందించడంతో సహ ఎస్సీఆర్ఎస్ఏ ఖచ్చితమైన ఏర్పాట్లను ఆయన ప్రశంసించారు. అంతేకాకుండా, వివిధ క్రీడా విభాగాలలో పిల్లలకు మార్గనిర్దేశం చేసిన అంకితభావంతో కూడిన కోచ్‌లను గుర్తించి గౌరవ వేతనాలను ఆయన ప్రదానం చేశారు.

ఈ సంవత్సరం వేసవి శిబిరంలో రైల్వే కుటుంబాల నుండి 71 మంది, రైల్వేయేతర 45 మందితో సహ 116 మంది పిల్లలు ఐదు ప్రధాన క్రీడా విభాగాలలో పాల్గొన్నారు: క్రికెట్ - 70 మంది,అథ్లెటిక్స్ - 17 మంది,ఫుట్‌బాల్ -18 మంది,కబడ్డీ - 7 మంది వాలీబాల్ - 4 మంది పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో రైల్వే ఉద్యోగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ (ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్) కె.ఎస్. నారాయణ కుమార్తెలు దేవి శ్రీ,కావ్య శ్రీ సాంప్రదాయ తరంగం (ఇత్తడి ప్లేట్‌పై బ్యాలెన్సింగ్ యాక్ట్)తో సహ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ అతిథిగా అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ. ఎడ్విన్, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్ లకావత్ డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ ఎం. దినేష్ కుమార్ ఇతర అధికారులు,ఉద్యోగులు హాజరయ్యారు.

మంచినీటి ట్యాంక్‌ పరిశీలించిన రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-పెదకాకాని : ఆంధ్రప్రదేశ్‌ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదకాకాని మండలంలోని నంబూరు గ్రామ రక్షిత మంచినీటి పథకంలో ఉన్న లోపాలను శనివారం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్‌, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ నంబూరు గ్రామ రక్షిత నీటి పథకం కింద ఉన్న వాటర్‌ ట్యాంకులు గుంటూరు కెనాల్‌ సమీపంలో ఉన్నాయి. అయితే వాటిలో ఫిల్టర్‌ బెడ్‌లో పాత ఇసుకను తీసివేసి కొత్త ఇసుక వేయకపోవడం వల్ల నీరు సరిగ్గా ఫిల్టర్‌ కాకుండా పోయిందని, దీని ఫలితంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లే కుళాయిల ద్వారా మురికినీరు మాత్రమే వస్తోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామ ప్రజలు తాగునీరు కోసం రక్షిత నీటిపై ఆధారపడలేక, ఖర్చుపెట్టి నీరు కొనుక్కొనే పరిస్థితికి చేరుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు, వారు త్వరితగతిన పరిష్కారం అందిస్తామన్న హామీ ఇచ్చినట్లు నేతలు వెల్లడించారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, నంబూరు గ్రామ సీపీఐ కార్యదర్శి కూసం నాగిరెడ్డి, లక్ష్మారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తహీనత వైద్య శిబిరం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఇన్నర్‌వీల్‌ క్లబ్‌ ఆఫ్‌ చిలకలూరిపేట, మంజు నర్సింగ్‌ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అనీమియా(రక్తహీనత)కు సంబంధించి ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్‌ అధ్యక్షురాలు గట్టు సరోజిని తెలిపారు. పట్టణంలోని డాక్టర్‌ గట్టు రంగారావు ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం నిర్వహిస్తారన్నారు. డాక్టర్‌ గట్టు రంగారావు, డాక్టర్‌ మంజువాణి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తారని, ఉచితంగా షుగర్‌ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నీరసం, గుండెదడ, కాళ్ల వాపులు, నొప్పులు తదితర లక్షణాలతో బాధపడే వారు ఉచిత వైద్య శిబిరానికి హాజరై తగు చికిత్స పొందవచ్చన్నారు.

ఆలూరులో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర- పొన్నూరు : ఆలూరు గ్రామం లో శనివారం విద్యు త్‌ షార్ట్‌ సర్క్యూట్‌తో పోకూరి బాబూరావు పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. శనివారం ఉదయం వాకి కుటుంబం పనులు నిమిత్తం బయటకు వెళ్లిన నేపథ్యంలో విద్యుత్‌ మీటర్ల వద్ద మంటలు చెలరేగి పూరింటికి అంటుకున్నట్లు తెలిపారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఆస్తి నష్టం అంచనా వివరాలు తెలియాల్సి ఉంది. గ్రామ కార్యదర్శికి ఘటనపై బాబూరావు ఫిర్యాదు చేశారు.

'తల్లికి వందనం' అమలుపై హర్షం

విశాలాంధ్ర-దుగ్గిరాల : రైలు పేటలోని బోస్‌ బొమ్మ సెంటర్‌ వద్ద అన్నా క్యాంటీన్‌లో సూపర్‌ సిక్స్‌ పథకాలలో ఒకటైన తల్లికి వందనం పథకం అమలుపై శనివారం టీడీపీ నాయ కులు కేకును కట్‌ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి తల్లికి వందనం అనే పేరుతో ఉన్న కేకును కట్‌ చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ప్రత్యేక పదార్థాలతో నిరుపేదలకు భోజనాన్ని పంపిణీ చేశారు. రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, నియోజకవర్గ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

డేటాను ఒకే ఫార్మాట్‌లో సమీకరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్‌ : వివిధ వనరుల నుంచి వచ్చిన డేటాను ఒకే ఫార్మాట్‌లో సమీకరిం చడానికి ఆన్‌టాలజీలు ఉపయోగప డతాయని ఐఐటీ మద్రాస్‌లోని సీఎస్‌ఈ ప్రొఫెసర్‌ డాక్టర్‌ పి.శ్రీనివాస కుమార్‌ అన్నారు. విజ్ఞాన్స్‌ యూనివర్సిటీలోని స్కూల్‌ ఆఫ్‌ కంప్యూటింగ్‌ అండ్‌ ఇన్ఫర్మాటిక్స్‌ విభాగంలోని డిపార్ట్‌మెం ట్‌ ఆఫ్‌ కంప్యూటర్‌ సైన్స్‌ అండ్‌ ఇంజి నీరింగ్‌ ఆధ్వర్యంలో 'సెకండ్‌ ఇంటర్నే షనల్‌ కాన్ఫరెన్స్‌ ఆన్‌ నెట్‌వర్క్స్‌ అండ్‌ సాఫ్ట్‌ కంప్యూటింగ్‌' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ ను శనివారం ఘనంగా ముగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్‌ డాక్టర్‌ పి.శ్రీనివాస కుమార్‌ మాట్లా డుతూ ఏఐ సిస్టమ్‌లు ఒక నిర్దిష్ట పరిసరంలో అర్థం చేసుకోవడం, నిర్ణయం తీసుకోవడం, లేదా సహాయపడే విధంగా రూపొందించడంలో ఆన్‌టాలజీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఏఐ సిస్టమ్‌లు సమాచారాన్ని అర్థం చేసుకునే విధంగా నిల్వ చేయాలంటే, ఆన్‌టాలజీలు అవసరమన్నారు. ఉదాహరణకు ఆరోగ్య రంగంలో 'రోగి', 'లక్షణం', 'ఔషధం' లాంటి భావనల మధ్య సంబంధాలుగా తెలియజేసారు. సాధారణ కీవర్డ్‌ సెర్చ్‌కు బదులుగా, అర్థాన్ని తెలుసుకొని ఫలితాలను ఇవ్వడంలో ఆన్‌టాలజీలు సహాయపడతాయన్నారు. వాతావరణం, ట్రాఫిక్‌, విద్యుత్‌ విని యోగం వంటి డేటాను బుద్ధిమంతమైన విధంగా ప్రాసెస్‌ చేయడంలో కూడా ఆన్‌టాలజీలను వినియోగిస్తారన్నారు. జైపూర్‌లోని ఎంఎన్‌ఐటీ- సీఎస్‌ఈ డిపార్ట్‌మెంట్‌ అసోసియేట్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ రమేష్‌ బాబు బత్తుల మాట్లాడుతూ ఏఐ ఆధారిత వ్యవస్థలు బ్యాంకింగ్‌లో వినియోగదారుల ప్రవర్తనలను విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించగలవన్నారు. పౌరుల భద్రతను పెంచేలా సీసీ కెమె రాలు, ట్రాఫిక్‌ మానిటరింగ్‌, ఎమర్జెన్సీ సేవలను మరింత సమర్థవంతంగా నడిపించడంలో ఏఐ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఐటీ సిల్‌చార్‌ అసోసియేట్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ కె.సుగన్య దేవి, ఎన్‌ఐటీ వరంగల్‌ అసోసియేట్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ యూఎస్‌ ఎన్‌ రాజు, హైదరాబాద్‌ మైక్రో సాఫ్ట్‌ సాఫ్ట్‌వేర్‌ ఇంజినీర్‌ ఆదిత్య సాలాది పాల్గొన్నారు.

నీట్‌ ఫలితాల్లో భాష్యం మెడెక్స్‌ విజయభేరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నీట్‌-2025 ఫలితాలలో భాష్యం మెడెక్స్‌ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్‌ భాష్యం రామకృష్ణ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను భాష్యం మెయిన్‌ క్యాంపస్‌లో ఆయన అభినందించారు. ఛైర్మన్‌ రామకృష్ణ మాట్లాడుతూ వివిధ కేటగిరిలలో భాష్యం మెడెక్స్‌ విద్యార్థులు కె.విక్రాంత్‌ ఆలిండియా 9వ ర్యాంకు, ఎస్‌.మనస్విని ఆలిండియా 49వ ర్యాంకు, ఆర్‌.తరుణ్‌ కుమార్‌ ఆలిండియా 51వ ర్యాంకు, షేక్‌ వసీమా ఆలిండియా 80వ ర్యాంకు, ఎస్‌.పి.జడ్సన్‌ ఆలిండియా 108వ ర్యాంకు, పి.సంజన ఆలిండియా 182వ ర్యాంకుతో మొత్తం ఆరుగురు విద్యార్థులు ఆలిండియా 200 లోపు ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. కేవలం ఒక్క బ్రాంచి నుండే 145 మంది విద్యార్థులు ఫ్రీ మెడికల్‌ సీట్లు సాధించగల ర్యాంకులు పొందడం భాష్యంకే గర్వకారణమన్నారు. ప్రతి ముగ్గురు విద్యార్థుల్లో ఒక విద్యార్థి ఫ్రీ మెడికల్‌ సీటు సాధించడం వెనుక మెడిఎయిమ్స్‌ ఫౌండేషన్‌ కరిక్యులమే ముఖ్య కారణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ఛైర్మన్‌ రామకృష్ణ, వైస్‌ ఛైర్మన్‌ హనుమంతరావు, మేనేజింగ్‌ డైరెక్టర్‌ భాష్యం సాకేత్‌ రామ్‌ లు అభినందించారు.

యోగాంధ్రకు ముస్తాబవుతున్న వర్సిటీ

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం శరవేగంగా ముస్తాబు అవుతుంది. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో క్రీడా మైదానం, లంకపల్లి బుల్లయ్య ఇండోర్‌ స్టేడియం, వర్సిటీ ప్రధాన రహదారి, గ్రంథాలయం తదితర పరిసర ప్రాంతాలలో వివిధ సుందరీకరణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం వర్సిటీ రిజిస్ట్రర్‌ ఆచార్య జి.సింహాచలం యోగాంధ్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు. వర్సిటీ మెయిన్‌ గేట్‌ నుంచి గ్రంథాలయం, స్పోర్ట్స్‌ హాస్టల్‌ వరకు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. యోగాంధ్ర 2025లో భాగంగా ఈ నెల 16వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక మెగా ర్యాలీ జరుగుతుందని తెలిపారు. వర్సిటీ మెయిన్‌ గేట్‌ నుంచి ఇండోర్‌ స్టేడియం వరకు ర్యాలీ, యోగాభ్యసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు సుమారు 2000 మందితో మెగా ర్యాలీ జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా ఈ నెల 18వ తేదీన వర్సిటీ ప్రధాన క్రీడా మైదానంలో సుమారు పది వేల మందితో యోగాంధ్ర వేడుకలు భారీ స్థాయిలో జరుగుతాయని తెలిపారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్ర 2025 కార్యక్రమాలలో ప్రతిఒక్కరూ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ బాలుర వసతి గృహాల చీఫ్‌ వార్డెన్‌ ఆచార్య కె.మల్లికార్జున్‌, ఇంజ నీరింగ్‌ కాలేజీ వైస్‌ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ చంద్రమౌళి, అసిస్టెంట్‌ ఇంజనీర్‌ డి.సతీష్‌ కుమార్‌, వసతి గృహాల డిప్యూటీ వార్డెన్లు డాక్టర్‌ కె.శశిధర్‌, డాక్టర్‌ పి.భరత్‌, డాక్టర్‌ ఎన్‌.బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు రోటరీ కృత్రిమ కాళ్ల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరంలో 2వ రోజు కూడా 35 మంది దివ్యాంగులకు 'ప్రభ ఫుట్‌' కృత్రిమ కాళ్ళను అమర్చారు. శనివారం మంగళగిరి వీటీజేఎం అండ్‌ ఐవీటీఆర్‌ డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో జరుగుతున్న క్యాంపులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన దివ్యాంగులకు, కోల్పోయిన కాలి కొలతల అనుగుణంగా కృత్రిమ కాళ్లను రూపొందించి అమర్చడమే కాకుండా వారికి ఈ కాళ్ళను ఉపయోగించి నడవడం, మెట్లు ఎక్కడం, కాలు ముడుచుకొని కూర్చోవడం వంటివి నేర్పించి తర్ఫీదు ఇస్తున్నారు. పూర్వ రోటరీ గవర్నరు తాళ్ల రాజశేఖర్‌ రెడ్డి పలువురు రొటారియన్లు పంపిణీ శిబిరాన్ని సందర్శించారు. సాధారణ కృత్రిమ కాళ్లకంటే ఈ ప్రభ ఫుట్‌ కాళ్ళు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయని లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందె మురళి మోహనరావు, ప్రాజెక్టు ఛైర్మన్‌ అనిల్‌ చక్రవర్తి, క్లబ్‌ డైరెక్టర్లు పోరేపల్లి నిరంజన్‌ గుప్త, వడ్లమూడి శ్రీనివాసరావు, చనుమోలు గోపాల్‌ మైగడ రాజశేఖర్‌, అందే రేవంత్‌ కుమార్‌, మాయకుంట క్రాంతి కుమార్‌, మునగపాటి నాగరాజన్‌ పాల్గొన్నారు.

వెంకటరామయ్యకు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి: కూరగాల్లు గ్రామ సీపీఐ సీనియర్‌ నాయకులు తోట వెంకటరామయ్య(73) శుక్రవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి శనివారం ఉదయం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్‌, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్‌ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆర్థల వెంకటరామయ్య, షేక్‌ మదీనా, గ్రామ సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేటి ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి వారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలలో భాగంగా పెదకాకాని మండలం అగతవరప్పాడు లోని మండల పరిషత్‌ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ నెల 15 ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు 'ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం' జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ కేరళ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్‌ కొండా వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిష్ణాతులైన వైద్య బృందంతో నాడీ పరీక్షించి..కీళ్ళ నొప్పులు, డిస్క్‌ సమస్యలు, సయాటికా, పక్షవాతం, మోకాళ్ళ అరుగుదల, ఆస్తమా, ఎలర్జీలు, అధిక బరువు, చర్మ వ్యాధులు, సోరియాసిస్‌, ఫైల్స్‌, హెచ్‌ఐవీ అండ్‌ ఎయిడ్స్‌, వెన్నుపూస సంబంధిత వ్యాధులు వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు మందులు ఉచితంగా ఇస్తారని అన్నారు.

ఎయిమ్స్‌లో రక్తదాతల దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి: ఎయిమ్స్‌లో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమం, ర్యాలీ జరిగింది. మంగళగిరి "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం!" అనే ప్రపంచ థీమ్‌ కింద అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్‌ ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌, సీఈవో ప్రొఫెసర్‌ అహంతెం శాంతా సింగ్‌ మాట్లాడుతూ ప్రజారోగ్యం, అవగాహన పట్ల సంస్థ యొక్క నిబద్ధతను వివరించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. రక్తదానం క్రమం తప్పకుండా చేయడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణాలు కాపాడడంలో దాని యొక్క ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌-చార్జ్‌ ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌ కమ్‌ డీన్‌ అకాడెమిక్‌ డాక్టర్‌ (ప్రొఫెసర్‌) శ్రీమంత కుమార్‌ దాస్‌, ఎయిమ్స్‌ మంగళగిరి ఐపిడి బ్లాక్‌ నుండి ఇన్‌-చార్జ్‌ మెడికల్‌ సూపరింటెండెంట్‌ ప్రొఫెసర్‌ (డాక్టర్‌) దేసు రామ మోహన్‌, పేకల్టి సభ్యులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య సంరక్షణ కార్మికులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు చెగువేరా జయంతి

విశాలాంధ్ర-తెనాలి : గాంధీ నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో శనివారం చెగువేరా జయంతి నిర్వహించారు. సీపీఐ, ఎఐఎస్‌ఎఫ్, ఇతర ప్రజా సంఘాల వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ తెనాలి నియోజక వర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికాలాంటి దేశాన్ని సైతం గడగడ లాడించిన గొప్ప విప్లవకారుడు చెగువీరా అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎన్నో పోరాటాలు చేస్తున్నారని చెప్పారు. పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు మాట్లాడుతూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎఐఎస్‌ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర నాయకులు పాశం వెంకటేష్, గుండు శివ, కుంభ రవితేజ, కోలా శేఖర్, రాహుల్, అఖిల్, అరుణ్, సాయి, రాజేష్ తదితరులు మాట్లాడారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరం లోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఉదయం 10 గంటలకు నగరంలోని బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య కళావేదికలో నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ మాదల శ్రీనివాస్, కార్యదర్శి గోగినేని విజయకుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్రనాథ్‌లను సమావేశంలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. గత 62యేళ్లలో పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసిన 30 మంది ఉపాధ్యాయులకు సత్కారం అందజేయనున్నామని తెలిపారు.

18న అర్చన మజుందర్ పర్యటన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతీయ మహిళా కమీషన్ మెంబర్ డాక్టర్ అర్చన మజుందార్ ఈ నెల 18న గుంటూరు జిల్లాలో పర్యటించనున్నారు. 17న రాత్రి ఢిల్లీ నుంచి బయలుదేరి గుంటూరు చేరుకుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో బస చేస్తారు. 18వ తేది గుంటూరు డివిజన్ పరిధిలోని ప్రజల నుంచి ఫిర్యాదులు/సమస్యలు స్వీకరిస్తారు. అనంతరం గుంటూరులోని మహిళా వసతి గృహాలను సందర్శిస్తారు. తదుపరి మహిళా లబ్ధిదారులు, జిల్లా యంత్రాంగంతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం గుంటూరు నుంచి బయలుదేరి విజయవాడలోని స్టేట్ గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రి బస చేస్తారు. 19న తిరుపతికి బయలుదేరి వెళతారు.

తల్లికి వందనంపై వైసీపీ విమర్శలు

దివాళా కోరుతనానికి నిదర్శనం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: తల్లికి వందనంపై వైకాపా విమర్శలు వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. ఒకే రోజు 67.27 లక్షల మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.10,091 కోట్లు జమ దేశ చరిత్రలోనే ఒక రికార్డు అన్నారు. పెద్ద ఎత్తున, పారదర్శకంగా సంక్షేమ పథకంపై వైకాపా, జగన్ విమర్శలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయన్నారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో విపక్షంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే హామీల్లో 80% అమలు చేసి, ప్రజలకు నమ్మకం కల్పించిన ఘనత సాధించిందన్నారు. సూపర్‌సిక్స్ హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు గౌరవం, విద్యావ్యవస్థకు బలం, సామాజిక సంక్షేమానికి పట్టం కట్టే ప్రయత్నం చేస్తోంద న్నారు. నిజానికి తల్లికి వందనం పథకం అర్హత ప్రమాణాలు గతంలో వైకాపా ప్రభుత్వం నిర్దేశించినవే అన్న జీవీ కూటమి ప్రభుత్వం లబ్దిదారుల సంఖ్యను గణనీయంగా పెంచి, అర్హులైన ప్రతి విద్యార్థి తల్లికి ఈ పథకం ప్రయోజనం అందేలా చేసిందన్నారు. వారి అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని తూర్పారబట్టారు జీవీ. అయిదేళ్లపాలనలో సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్న పథకాలు చూసి ఓర్వలేక, అసూయతో రగిలిపోతున్నారన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, నిరుద్యోగాన్ని పెంచి, రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత వారిదని కానీ కూటమి ప్రభుత్వం ఆ అప్పుల భారాన్ని మోస్తూనే, సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లికి రూ.15,000 సహాయం అందిస్తూ, విద్యను ప్రోత్సహిస్తూ, స్త్రీ శక్తిని గౌరవిస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లోనే రాజకీయంగా ప్రజలకు దూరమై, అధికారం కోల్పోయిన అక్కసుతో వైకాపా ఉలికిపాటుకు గురవుతోందన్న జీవీ వారి తప్పుడు ప్రచారాలు, అసత్య ఆరోపణలు ప్రజలను మభ్యపెట్టలేవని స్పష్టం చేశారు. ఇకనైనా వారి వైఫల్యాలు గుర్తించి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని గౌరవించాలని సూచించారు. లేకపోతే, ప్రజలు వైకాపా, జగన్‌కు పూర్తిస్థాయిలో దూరం అవుతారనడంలో సందేహం లేదన్నారు.

రెండు సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరంలో రెండు సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో సీపీఐ 41వ డివిజన్ శాఖ మహాసభ శనివారం సాయంత్రం జరిగింది. సైదారావు అధ్యక్షత వహించగా డివిజన్ కార్యదర్శి చేపర్తి కృష్ణారావు కార్యకలాపాలు వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటు స్థలంలో 32 లక్షలు మందికి ఇంటి పట్టాలు ఇవ్వటం జరిగిందని, ఎక్కువ కేవలం పట్టాలు పట్టాలుగా ఉన్నాయని వారందరికీ కూడా రెంటు సెంట్ల స్థలంలో రూ.5 లక్షలతో నిర్మాణం చేపట్టాలని అన్నారు. అర్హులైన పేదలందరితో సుమారు 15 వేల వరకు అప్లికేషన్లు సీపీఐ ఆధ్వర్యంలో పెట్టించారని, వాటిని సచివాలయాలు అలాగే గుంటూరు తూర్పు, పశ్చిమ తహశీల్దార్ కార్యాలయాల్లో, నగరపాలక సంస్థలో కూడా అందజేశామని చెప్పారు. వెంటనే ఆయా దరఖాస్తు లను విచారించి అర్హులుగా చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ స్థానిక సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని, తద్వా రా పార్టీ అభివృద్ధి జరుగుతుం దని చెప్పారు. ఈ మహాసభలో ఐదు గురుతో కమిటీని ఎన్నుకున్నారు. కార్య దర్శిగా చేపర్తి కృష్ణారావు, సహాయ కా ర్యదర్శిగా సైదారావును ఎన్నుకున్నారు

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని పెదకాకాని, నంబూరు, వెనిగండ్ల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను పొన్నూరు నియోజక వర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శనివారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు, మండల టీడీపీ అధ్యక్షులు పలివెల మురళీకృష్ణ, దర్శి భాస్కరరావు, బోయపాటి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరును పట్టించుకోకపోవటం బాధాకరం

- మెట్రోను విజయవాడ, అమరావతి, గుంటూరు మీదుగా కలపాలి
- ప్రముఖ యువ పారిశ్రామికవేత్త ఏలూరి ప్రసాదరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాజధాని అమరావతికి ప్రధాన కేంద్రంగా గుంటూరు నగరం ఉందని, అటువంటి నగరాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవటం బాధాకరమని యువ పారిశ్రామికవేత్త ఏలూరి ప్రసాదరావు ఆవేదన వ్యక్తంచేశారు. గుంటూరును అమరావతికి ఇన్‌క్లూడ్ చేయకుండా గుంటూరును బైపాస్ చేసి పెనమలూరు, గన్నవరం, నందిగామలను అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకెళ్లడం కరెక్ట్ కాదన్నారు. గుంటూరుకు 35 కి.మీల సరౌండింగ్‌లో 25వేల మంది ఎన్‌ఆర్‌ఐలు ఉన్నారని.. గుంటూరుకు 150 సంవత్సరాల చరిత్ర ఉందని.. పొగాకు, చిల్లీస్, ఎడ్యుకేషన్ హబ్ వంటి చరిత్ర ఉన్న గుంటూరును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. రాజధానికి పోయేందుకు సరైన కనెక్టివిటీ లేదని, తాడికొండ మీదుగా అమరావతి వెళ్లాలంటే నరకం కనపడుతుందని, కనీసం రోడ్డు కూడా లేదని సీఎం చంద్రబాబుకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నుంచి అమరావతికి ఆరు కనెక్టివిటీలు ఉన్నాయని, ఆవిధంగా గుంటూరుకు కూడా ఆరు కనెక్టివిటీలు కల్పించాలని ఆయన కోరారు. గుంటూరులో ఉన్న నాయకులు గుంటూరుకు ఉన్న ప్రాధాన్యతను పాలకులకు తెలపకపోవటం.. అలాగే గుంటూరుకు గొడ్డలిపెట్టు వంటి మిర్చియార్డ్‌ను అక్కడి నుంచి తరలించకపోవటం వంటివి గుంటూరు ఎక్స్‌టెన్షన్ కాకపోవటానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి యార్డ్‌ను అక్కడి నుంచి తరలించాలని, అమరావతికి కనెక్టివిటీ ఇచ్చే విషయంలో గానీ.. గుంటూరును ఇన్నర్‌రింగ్ రోడ్డులో కలిపే దిశగా.. విజయవాడ, అమరావతి గుంటూరు మీదుగా మెట్రోను కలపాలని కోరారు. ఎంతో చరిత్ర ఉన్న గుంటూరుకు కాకుండా విజయవాడ నుంచి అమరావతికి అంటున్నారని, అమరావతి నుంచి గుంటూరుకు మెట్రోను ఎందుకు ఎక్స్‌టెన్షన్ చేయరని ప్రశ్నించారు. మెట్రోను ఇన్నర్‌రింగ్ రోడ్డు వరకు కాకుండా అమరావతి వరకే తీసుకెళ్లడం బాధాకరమన్నారు. ఇది కరెక్ట్ కాదని, చిత్తూరు, నెల్లూరు, కడప, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ వంటి నగరాలలో పరిశ్రమలు పెట్టేందుకు ప్రభుత్వం ఆలోచనలు చేస్తున్నాయని, పరిశ్రమలకు గుంటూరు తగదా? అని ప్రశ్నించారు. అదేవిధంగా గుంటూరు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, రూ.15వేల కోట్లుకు సంబంధించి డీపీఆర్‌లు కూడా తయారు చేసినట్లు చెప్పారు. గుంటూరులో పరిశ్రమలు పెట్టినట్లయితే సుమారు 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి అంబాసిడర్ అయిన నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రసాదరావు అన్నారు.

రంగనాయక స్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర- యద్ద పాడు : మండలంలోని సొలస గ్రామంలోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయ వార్షికోత్సవం శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శాంతి కళ్యాణాన్నీ కమనీయంగా జరిపించారు. ఆలయ ప్రతిష్ట చేసి 140 సంవత్సరాలు పూర్తవటంతో ఆలయ ప్రధాన అర్చకులు పర్చూరి రామకృష్ణమాచార్యుల పర్యవేక్షణలో యాగ్నిక స్వామి పరుచూరి నితిన్ ఆధ్వర్యంలో ఋత్వికులు నారాయణం లక్ష్మాచార్యులు, నందిగం సంపత్ కుమార్‌లు కళ్యాణ వేడుకలు చేశారు. ఆయా కార్యక్రమాలు ఆలయ ధర్మకర్తలు వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగాయి. కళ్యాణం నందు అరవపల్లి వంశీయులు గిరీష్ శారద దంపతులు, కొల్లూరు హరికృష్ణ, వెంకట కోటేశ్వరరావు, కోటి నాగచంద్రిక, దంపతులు పెళ్లి పీటలపై కూర్చున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో 5గురికి గాయాలు

విశాలాంధ్ర-యద్దపాడు : 16వ నంబర్ జాతీయ రహదా రిపై జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు గాయపడ్డారు. రోడ్డు సిబ్బంది కథనం మేరకు బాపట్ల జిల్లా మార్టూరు మండలం వలపర్లకు చెందిన దంపతులు మహమ్మద్, హసీరా, వారి ఇద్దరి పిల్లలు సహీరా, నసీర్ కలసి ద్విచక్ర వాహనంపై శనివారం గుంటూరు నుండి తిరిగి వస్తూ యద్దపాడు వద్ద నక్కవాగు సమీపంలో వారి వాహనాన్ని అదే మార్గంలో వెళుతున్న గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో అదుపు తప్పి కిందపడ్డారు. నలుగురు గాయపడటంతో క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గణపవరంకు చెందిన షేక్ మహబూబ్ బాషా శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై గుంటూరు వైపు వెళుతుండగా యద్దపాడు నూలుమిల్లు ఎదురుగా వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టాడు. క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్ గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్ షాక్‌తో బాలుడి మృతి

విశాలాంధ్ర- యద్ద పాడు : గ్రామంలోని బీసీ(మంగలి) కాలనీకు చెందిన 15 ఏళ్ల బాలుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం నాదెండ్ల కిరణ్‌బాబు తల్లి శివకుమారితో కలిసి కాలనీలో నివసిస్తున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో మైదవోలు వెళ్లే దారిలో వైఎస్సార్ విగ్రహం సమీపంలో సొంతంగా ఒక చిన్న టిఫిన్ హోటల్ నిర్వహిస్తున్నారు. పిండి గ్రైండ్ చేయడానికి గ్రైండర్‌ను ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అపస్మార స్థితికి చేరుకున్నాడు. దీంతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదర్శంగా నిలిచిన శంభూనాథ్

విశాలాంధ్ర-పెదకాకాని : ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా చింతా శంభూనాథ్ 42 సార్లు రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. రక్తదానం వలన ఆరోగ్యానికి మంచిదన్నారు. అవసరమైన సందర్భాలలో రక్తదానం చేయటం వల్ల ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు. చాలామంది వివిధ సంస్థల ద్వారా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి గర్భిణీలకు సర్జరీ పేషెంట్లకు రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. రక్తదాన దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలియజేశారన్నారు.

చేగువేరా ఆశయాలు నెరవేరుస్తాం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చేగువేరా ఆశలు, ఆశయాలను నెరవేరుస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ అన్నారు. ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రపంచ విప్లవకారుడు చేగువేరా 97వ జయంతి సందర్భంగా గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిధిగా హాజరైన బందెల నాసర్‌జీ మాట్లాడుతూ చేగువేరా ఒక అర్జెంటినా మార్క్సిస్ట్ విప్లవకారుడు, వైద్యుడు, రచయిత, మేధావి, గెరిల్లా నాయకుడు, సైనిక సిద్ధాంతకుడు, క్యూబన్ విప్లవములో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. ఆయన మరణించిన తరువాత, అతడి విలక్షణ శైలి కలిగిన ముఖాకృతి ప్రపంచవ్యాప్తంగా విప్లవభావాల సంస్కృతికి ప్రపంచ చిహ్నంగా మారిందన్నారు. క్యూబా తిరుగుబాటు తరువాత, గువేరా నూతన ప్రభుత్వంలో అనేక ప్రధాన పాత్రలను పోషించారని చెప్పారు. రెవల్యూషనరీ ట్రిబ్యునల్స్‌లో యుద్ధ నేరస్థులుగా పరిగణింపబడిన వారి వినతులు, ఫైరింగ్ దళాలను సమీక్షించడం, పరిశ్రమల శాఖా మంత్రిగా, వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టడం, జాతీయ బ్యాంకు అధ్యక్షునిగా పనిచేయటం ఎన్నో గొప్ప పనులు చేయటం మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్, నగర కార్యదర్శి ప్రణీత్, నగర నాయకులు అజయ్, సాయి గణేష్, వెంకట్, భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పన్ను బాదుడును ఐక్యంగా అడ్డుకోవాలి

విశాలాంధ్ర-తెనాలి : విద్యుత్ మీటర్ల మార్పిడిని, ఇంటిపన్ను బాదుడును ఐక్యంగా అడ్డుకోవాలని సిపిఎం నాయకులు తెనాలి కమిటీ కార్యదర్శి ప్రసాద్ శనివారం మార్కెట్ యార్డ్ ముఠాకార్మికులకు, సివిల్ సప్లయి కార్మికులకు చెప్పారు. ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టి మన పొట్టలు కొట్టే ఈ విద్యుత్ సంస్కరణలను త్రిపి కొట్టాలని పిలుపునిచ్చారు. బాబూరావు, వీరయ్య, యోహాను, తదితరులు పాల్గొన్నారు.

17న 'పాలస్తీనా సంఘీభావ దినోత్సవం'

వామపక్షాల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ చేపట్టిన మారణహోమాన్ని ఖండిస్తూ ఈ నెల 17న 'పాలస్తీనా సంఘీభావం దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నట్లు వామ పక్ష పార్టీల నాయకులు వెల్లడించారు. ఈ మేరకు సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్ రెడ్‌స్టార్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఎంసీపీఐ(యూ)లు గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోనీ వీఎస్‌కే హాలులో శనివారం సమావేశమయ్యాయి. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సీపీఐ(ఎం) నగర కార్యదర్శి కె.నళినికాంత్, సీపీఐ ఎంఎల్) నాయకురాలు ఎన్.విష్ణు, రెడ్‌స్టార్ జిల్లా కార్యదర్శి మన్నవ హరిప్రసాద్, ఎంసీపీఐ(యూ) నేత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 'గాజాలో జరిగిన దాడుల్లో ఇప్పటివరకు 55 వేల మందికి పైగా పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థుల ఆశ్రయాలపై దాడి చేయడం మానవత్వానికి వ్యతిరేకమన్నారు. ఇది ఒక రకంగా జాతి నిర్మూలనేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ 'ఫ్రీడమ్ ఫ్లోటిల్లా' అనే మానవతా సహాయక నౌకపై అంతర్జాతీయ జలాల్లో దాడి చేసిన ఘటనను కూడా వారు తీవ్రంగా ఖండించారు. వలంటీర్లను వెంటనే విడుదల చేయాలని, గాజాకు నిర్బంధం లేకుండా సహాయం అందించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం పాలస్తీనా పట్ల తన చారిత్రాత్మక మద్దతును మరిచి, ఇజ్రాయెల్ అక్రమ చర్యలపై నిశ్శబ్దంగా ఉండడం నిరాశ కలిగిస్తోందన్నారు.

ఇజ్రాయెల్‌తో ఉన్న సైనిక-భద్రతా ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలస్తీనా సంఘీభావ దినోత్సవంలో వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, నాయకులు ఆకిటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారంగా చట్టబద్ధత కల్పించి శాశ్వత పరిష్కారం చూపాలని చిలువూరు నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి పట్టణంలోని పెన్షనర్స్ హాల్లో రాష్ట్ర నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికు ఏటుకురి విజయ కుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో రాజ్యాంగ ధర్మాసనం రాజ్యాంగ నాయ సమీక్ష ద్వారా వర్గీకరణను సమర్థిస్తూ అనుకూల తీర్పు వెలువరించినా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు లోబడి రోస్టర్ ప్రక్రియలో ఎస్సీల్లో అణగారిన వర్గాలకు మాదిగ సామాజిక వర్గానికి అదనపు లబ్ధి అవకాశం కల్పించకుండా ఏడు దశాబ్దాల పైబడి ఎస్సీ రిజర్వేషన్లు తమ జనాభా నిష్పత్తి కన్నా చాలా అధికంగా అనుభవించి బాగా అభివృద్ధి చెందిన మాల సామాజిక వర్గానికి అదనపు లబ్ధి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం ప్రవర్తిస్తూ ఉంటే మందకృష్ణ మాదిగ మౌనం వహించడం అన్యాయమని నాగరాజు మాదిగ ఆరోపించారు. మాదిగ జాతికి జరుగుతున్న తీవ్ర అన్యాయంపై కనీసం ప్రశ్నించకపోవడం దారుణమని కేంద్రంలో మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో మంద కృష్ణ చేసుకున్న చీకటి ప్యాకేజ్ ఒప్పందానికి పరాకాష్ట అని, మందకృష్ణ వైఖరిని అంబేద్కర్ భావజాలానికి వ్యతిరేకమని విమర్శించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకు రాజీలేని పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. షాలెం రాజు మాదిగ, గుండాల ఆనంద్ మాదిగ, నలుకుర్తి కోటేశ్వరరావు మాదిగ, జిల్లా నాయకులు కొమరాల శ్రీనివాసరావు మాదిగ, వాలేటి భూషణం మాదిగ, కాసుకుర్తి నవీన్ మాదిగ, కుక్కమళ్ళ శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల ఫార్మసీలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రక్తదానం చేయండి ప్రాణాలను నిలబెట్టండి అనే నినాదంతో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలిండియా బాడీ ఆర్గాన్ డోనర్స్ అసోసియేషన్ భాగస్వామ్యంతో గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్ ద్వారా నిర్వహించారు. అఖిలభారత శరీర అవయవ దాతల సంఘం చైర్‌పర్సన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానానికి సమోదైన విద్యార్థులను అభినందిస్తూ ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని మెచ్చుకున్నారు. రక్తదానం అవసరం, ప్రాముఖ్యత గురించి వివరించారు. జీజీహెచ్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జి.శివరామకృష్ణ, డాక్టర్ వంశీ కుమార్, ఏఐబి ఓడీఏ గుంటూరు జిల్లా కార్యదర్శి కొండవీటి నర్మదా, డీఎంహెచ్ఓ కార్యాలయం జిల్లా సూపర్‌వైజర్ జె.వీరస్వామి, టెక్నికల్ సూపర్‌వైజర్ ఎం.శివశంకర్, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖ నరేష్ బాబు ప్రసంగించారు. మొత్తం 51 యూనిట్ల రక్తాన్ని సేకరించబడిందని కోఆర్డినేటర్ వి.జోజి బాబు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి అభినందనలు తెలియజేశారు. కళాశాల విభాగాధిపతులు డాక్టర్ హరే కృష్ణరాయ, డాక్టర్ ఎస్‌కే ఆలీ, బి.సంజన, సిహెచ్ కార్తికేయ, శ్రీరామ్, జి.ఉమా మహేశ్వరరావు, కె.ప్రణీత్, సీతారాం, పి.నివేదిత, స్ఫూర్తి, షేక్ అస్మా, కె.హర్షవర్ధన్ పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నీట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ఆల్ ఇండియా కేటగిరిలో 1, 5, 6, 8, 10 ర్యాంకులు వచ్చాయని అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ తెలిపారు. గుంటూరు జోన్ నుంచి అన్ని కేటగిరిలో కలిపి ఎం.అరవింద్ 13వ ర్యాంకు, జె.శ్రీ కీర్తన 109వ ర్యాంకు, ఎం.రోహన్ 133వ ర్యాంకు, ఎస్‌కే నిహాల్ పర్వేజ్ 180వ ర్యాంకు, జి.లక్ష్మి దివ్యశ్రీ 187వ ర్యాంకు, సీహెచ్ రితికా రెడ్డి 296వ ర్యాంకు, కె.సిరి వెన్నెల 847వ ర్యాంకు, వి.లిధియా జాస్మిన్ పాల్ 976వ ర్యాంకులతో పాటుగా 5000 లోపు 41 మంది, 10000 లోపు 83 ర్యాంకులు, 195 మందికిపైగా విద్యార్థులకు మెడికల్ సీట్లు సాధించే ర్యాంకులు వచ్చాయన్నారు. విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ తదితరులు అభినందనలు తెలియజేశారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన గుంటూరు సిటీ, వెంకట్రావుపేట 2వ లైను, డోర్.నెం.15-12-159 కాపురస్తురాలు మామిదాల అంకరాజుగారి భార్య షేక్ రహిమూన్ గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి షేక్ మస్తాన్ సాహెబ్ గారి కుటుంబ సభ్యులైన 1) షేక్ మస్తాన్‌బీ, 2) షేక్ శ్రీనివాసరావు, 3) షేక్ అనిలా బేగం, 4) షేక్ రోషన్‌బీ, 5) షేక్ నాగూర్‌బీ, 6)షేక్ నాగూర్ అను వారలకు సంక్రమించిన ఆస్తిని అమ్ముటకు బహిరంగ పరచగా నాక్లయింటు కొనుగోలు చేయుటకు సిద్ధపడి విక్రయ బయానా అగ్రిమెంటు షేక్ మస్తాన్ బీ వగైరాల వద్ద నుండి పొంది వారికి కొంత క్రయ ధనము చెల్లించియున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టు జప్తులు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజుల లోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాత పూర్వకమైన ఆధారాలతో తెలియజేయగలరు. గడువు లోగా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించి నాక్లయింటు సదరు షేక్ మస్తాన్ బీ వగైరాల వద్ద నుండి సక్రమమైన విక్రయ దస్తావేజును పొందగలరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తినిగాని, నాక్లయింటు హక్కులను గాని బైండుచేయజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు డి. లోగా సరసరావుపేట రి.డి., ప్రస్తుతం గుంటూరు రి.డి. కాకుమాను సబ్.డి. కట్రపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన నాగులపాడు గ్రామ డి.నెం.378-5, 378-6, 378-7ర్లు మింజుమలె య.0-82సెంట్లు భూమికి **హద్దులు:తూర్పు:**పోపులూరి నాగేంద్రమ్మ గారి భూమి హద్దు, **దక్షిణం:**నిజాంపట్నం శ్రీనివాసరావు గారి భూమి హద్దు,**పడమర:**కాపు కుసుమ కుమారి గారి భూమి హద్దు,**ఉత్తరం:**పాటిబండ్ల శేషారావు గారి భూమి హద్దు.ఈ హద్దుల మధ్య య.0-82సెంట్లు యావత్ విశిష్టములతో సహా.

వలివేటి నాగేశ్వరరావు, అడ్వకేట్
5వ లైను, కన్నావారితోట,గుంటూరు. సెల్: 9032061847

CHANGE OF SURNAME

I, **SAYYAD KARIMULLA** (old name) S/o. **SAYYAD SAIDA**, Resident of Door No: 22-12-166, Vura Krishnaiah Vari Street, Near St Patric School, Lalapet, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my surname as **SYED KARIMULLA** (New Name) S/o. **SYED SAIDA**. Hereafter my surname is known as **SYED KARIMULLA** (New Name) S/o. **SYED SAIDA.**

దస్తావేజు పోయినవి

నా క్లయింటు గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు (మం&గ్రామ) కాపురస్తులు మెరికెనపల్లి వెంకట సాంబశివరావు, తండ్రి.(లేటు)పరమేశ్వరుడుకు తన తండ్రి గారైన మెరికెనపల్లి పరమేశ్వరుడు గారి పేరటికి మెరికెనపల్లి సుబ్బారావు ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది.28-08-2008వ తేదీన దస్తావేజు నెంబరు 2457/2008గా రిజిష్టరు చేసిన దఖలు దస్తావేజు మరియు ది.25-08-2008వ తేదీన మెరికెనపల్లి సుబ్బారావు గారు ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెంబరు 2439/2008గా రిజిస్టరు చేయించిన హక్కు విడుదల దస్తావేజు వున్నటువంటి కవర్ తీసుకొని, ప్రత్తిపాడులోని జిరాక్స్ షాపుకు వెళుతుండగా, ఎక్కడో జారి పడిపోయినది. ఎక్కడ విచారించిననూ దాని జాడ తెలియరాలేదు. పైతెల్పిన దస్తావేజులు ఎవరికైనా దొరికినయెడల ఈక్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు. అట్లుగాక సదరు దస్తావేజులు ఉపయోగించి క్రయవిక్రయాలు గాని, అగ్రిమెంట్లు గాని జరిపిన యెడల అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

రామినేని కోటేశ్వరరావు, అడ్వకేట్
17/3 అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9346446056

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు నగరం, బ్రాడీపేట, 1/19, డోరు నెం.5-64-84 కాపురస్తులు బత్తుల వెంకట సుబ్బారావు గారి భార్య బత్తుల సరస్వతి గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటుకు కుమారుడు మరియు కుమార్తెకలరు.నాక్లయింటు కుమారుడు భరత్ కుమార్ ఉద్యోగ రీత్యా దుబాయ్‌లో స్థిరపడినాడు. నాక్లయింటు నివాసముంటున్న డాబా యింటిని అమ్మాలని అనుకున్నారు. ఈ నేపధ్యంలో ది.10-06-2025 ఉదయం 11 గంటలకు నాక్లయింటు, ఆమె కుమారుడు భరత్ కుమార్ నాక్లయింటు ఇంటి వద్ద నుండి వారి యింటికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులను రెండు చేసంచులలో పెట్టుకొని ఆటోలో గుంటూరు నగరంలోని బ్రాడీపేట 4/14 నందలి జిరాక్సు షాపు వద్దకు వచ్చి అక్కడ నాక్లయింటు కోసం వేచిఉన్న సింగరాజు రాఘవరామ్‌తో మాట్లాడి జిరాక్సు షాపులోనికి వెద్దామని చూడగా, నాక్లయింటు పెట్టుకున్న రెండు చేసంచులలో ఒకటి మాత్రమే కనిపించినది. దానిలో నాక్లయింటు కుమారుడు కొనుగోలుచేసిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం.168/2008రు మాత్రమే ఉన్నది. మరొక సంచిలో పెట్టియున్న దస్తావేజు నెం. 378/1953రు ఒరిజినల్ లింకు దస్తావేజు కనపడలేదు. నాక్లయింటు ఆ చుట్టుపక్కల ఎంత వెతికిననూ కనపడలేదు. ఆ రోజు నుండి యీ రోజు వరకు బ్రాడీపేట 4/14 చుట్టుప్రక్కల, నాక్లయింటు చేసంచి, మరియు దానిలో ఉన్న ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.378/1953 గురించి నాక్లయింటుకు సమాచారం ఏమి లభించలేదు. కావున ఎవరికైన నాక్లయింటు యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.378/1953 దొరికినయెడల నాకు గాని నాక్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

అల్లాడి ఆది శేషయ్య, అడ్వకేట్,
ఆఫీసు : గోకుల్ కోర్టు కాంప్లెక్స్,
జిన్నాటవర్ సెంటర్, చందన బ్రదర్స్ ప్రక్కన,
గుంటూరు, సెల్. 9951163385

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, రైలుపేట కాపురస్తులు కొత్తూరి వెంకట సుబ్బారావు గారి కుమారుడు కొత్తూరి వెంకట కిరణ్ కుమార్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ది.07-03-2025న తన కుటుంబ ఆస్తులకు సంబంధించి లిఖిత పూర్వక ఏర్పాటు చేసుకొను నిమిత్తం తన పూర్వీకులైన కొత్తూరి కోటయ్య గారి కుమారుడు సత్యన్నారాయణ గారి పేరిట ఫిరంగిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు ది.04-07-1973న దస్తావేజు నెం.686/1973గా రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజున్నూ అదే విధంగా వూర లక్ష్మినరసింహం గారి కుమారుడైన సీత రామయ్య గారి పేరిట గుంటూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు ది.04-11-1981న దస్తావేజు నెం.11508/1981గా రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజులను, అరండల్‌పేట 10వ లైను నందలి జంబో జిరాక్స్ షాపు నందు జిరాక్స్ తీయించుకొని తిరిగి వెళ్ళు సందర్భములో సదరు జిరాక్సులతో కూడిన ఒరిజినల్ దస్తావేజులు ఉన్నకవరు పోయినది, ఎంత వేతికినను ప్రయోజనము లేక పోయినది. కనుక సదరు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనను దొరికిన యెడల ఈ దిగువ చిరునామాకు అందజేసి తగినపారితోషకము పొందగలరు, అటుల కాక సదరు ఒరిజినల్ దస్తావేజులను దుర్వినియోగ పరచిన యెడల నా క్లయింటు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు భాధ్యులు కాగలరు అని తెలియపరచుచున్నాము.

దిరిశాల దేవకీ నందన్(దేవా), న్యాయవాది,
ఇంటి నెం.154, 10వ లైను కృష్ణ నగర్, గుంటూరు. సెల్: 9849800839

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన పిరమిల్ లిమిటెడ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునదేమనగా, షేక్ మహబూబ్ గారి భార్య రషీద గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని 1)పఠాన్ గౌషియా,W/o.లేటు అజీజ్‌ఖాన్, 2) పి. ముక్తియార్, S/o. అజీజ్ ఖాన్, 3) పి. రేష్మ, D/o.అజీజ్ ఖాన్, 4)పఠాన్ హకీముల్లా ఖాన్ @ చాంద్ భాషా S/o. లేటు మస్తాన్ ఖాన్, 5) పఠాన్ హబిముల్లా ఖాన్,S/o.లేటు మస్తాన్ ఖాన్ గార్ల వద్ద నుండి కొనుగోలు నిమిత్తం ఋణంకొరకు మాక్లయింటును సంప్రదించియున్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన దస్తావేజు నెంబర్లు 931/1979 మరియు 4253/1974లు శిధిలమైనవని, వాటిలో కొన్నిపేజీలు కనిపించలేదని మాక్లయింటుకు డాక్యుమెంట్ వెరిఫికేషన్ అప్పుడు తెలిసియున్నది. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోగా నాకు గాని, నాక్లయింటుకు గాని తెలియజేయగలరు.గడువులోగా ఎట్టి క్లయిములు రాని యెడల షెడ్యూలు ఆస్తిని నిష్పేచిఆస్తిగా భావించి మా క్లయింటు ఋణంమంజూరు చేయుదురని తెలియజేయడమైనది.

షెడ్యూలు:గుంటూరు డి॥ & సబ్.డి॥, జి.యం.సి. ఏరియా లిమిట్స్, కాపుమానువారి తోట, 1/4వ లైను, మసీదు వీధి, టి.యస్.నెం.727, 728లో చ.గ.74-4లు స్థలము, అందలి ఆర్.సి.సి. డాబా డోర్.నెం.7-2-100/2. అసిస్మెంట్ నెం. 1021046005 గల ఆస్తికి **హద్దులు. తూర్పు:** షేక్ రషీద గారి రేకుల షెడ్డు, అ.34లు, **దక్షిణం:** షేక్ ఇబ్రహీమ్ గారి ఆస్తి, అ.20లు, **పడమర:** షేక్ గఫూర్ గారి ఆస్తి, అ.33లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, అ.20లు.

కె. ప్రమీల, అడ్వకేట్
చంద్రమౌళీనగర్, గుంటూరు. సెల్ : 9985037449
గుంటూరు తేది: 14-06-2025

విశాలాంధ్ర ఆదివారం 15 జూన్, 2025

‘తల్లికి వందనం’ మున్సిపల్ కార్మికులకూ వర్తింపచేయాలి

కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ‘తల్లికి వందనం’ పథకాన్ని ఆప్కాస్‌లో ఉన్న మున్సిపల్ కార్మికులందరికీ వర్తింపజేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి విజ్ఞప్తి చేశారు. స్థానిక 9వ శానిటరీ డివిజన్(లాంచెస్టర్ రోడ్) కార్యాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలలో ఒకటైన తల్లికి వందనంలో చదువుకుంటున్న పిల్లలందరికీ ఇస్తామన్నారని, కానీ మున్సిపల్ కార్మికుల పిల్లలకు ఇవ్వకపోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే సమ్మె కాలంలో మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ పథకాలకు అర్హులను చేస్తామన్న అధికారులు నేడు అది మరిచారని, పారిశుద్ధ్య కార్మికులను గొప్పగా చూసుకుంటామని చెబుతున్న ప్రభుత్వాలు వారిని చిన్నచూపు చూడడం సరికాదన్నారు. ప్రభుత్వ పథకాలకు మున్సిపల్ కార్మికులందరినీ లబ్ధిదారులుగా చేసి వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపుదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని వేతనాలు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు రావలసిన దబ్బులు, చెప్పులు బట్టలు, కుట్టుకూలి, నూనెలు, టవల్స్ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. కార్మికులకు అవసరమైన పరికరాలు సరఫరా చేయాలన్నారు. డివిజన్‌లో డంపర్ బాక్సులు పెంచి కార్మికులకు పనిభారం తగ్గించాలని, ట్రక్టర్లకు ఇద్దరు వర్కర్ల బదులు ఐదుగురు వర్కర్లను వినియోగించాలని, జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, రిటైర్డ్ కార్మికుల స్థానంలో బదిలీ కార్మికులను ఆప్కాస్‌లోకి చేర్చాలని, పెండింగ్‌లో ఉన్న చనిపోయిన కార్మికుల పిల్లలను విధుల్లోకి తీసుకొని కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చినబోతుల వెంకట్రావు, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి వెంకట్రావు, కోశాధికారి కోటి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని మహిళలపై విషం చిమ్మేలా ప్రచారం చేస్తున్న సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజధాని రైతులు, మహిళలు, రైతు కూలీలు రాజధానిలో శనివారం రాస్తారోకో, నిరసన ప్రదర్శనలు జరిపారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో ప్లకార్డులు పట్టుకొని అబద్దాల సాక్షి మీడియా..డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సాక్షిని నిషేధించాలని డిమాండ్ చేశారు. మందడంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాజధానిపై, మహిళలపై అసహ్యకర, జుగుప్సాకరమైన వ్యాఖ్యలతో మానసిక క్షోభకు గురిచేసేలా ఉద్దేశపూర్వకంగా సాక్షి టివి ఛానెల్‌లో డిబేట్ నిర్వహించారని రైతులు, మహిళలు మండిపడ్డారు.

లోకేష్‌పై ఆరోపణలు మానుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వెల్లివిరిసిందని తెలుగు రైతు గుంటూరు జిల్లా నాయకులు కళ్ళం బాపిరెడ్డి అన్నారు. శనివారం తాడేపల్లిలోని వారి నివాసంలో మాట్లాడుతూ మంత్రి లోకేష్ పై వైసీపీ చేసిన అసత్య ఆరోపణలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం, ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింప చేయడం హర్షించదగిన విషయమన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. తల్లికి వందనం పథకంలోని రూ.2 వేలు మంత్రి లోకేశ్ జేబులోకి వెళ్లాయని వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు.

సీఆర్ పార్కు అభివృద్ధికి కృషి: కార్పొరేటర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) పార్కు అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక 35వ డివిజన్ కార్పొరేటర్ బాబు తెలిపారు. స్థానిక కృష్ణనగర్‌లోని చంద్ర రాజేశ్వర రావు పార్కులో ‘ఆరోగ్యమే మహాభాగ్యం’ అనే నినాదంతో రెండు సంవత్సరాల నుంచి ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు సీఆర్ పార్క్ ఎక్స్‌సైజ్ వారియర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా వ్యాయామం నేర్పించడం జరుగుతుంది. కమిటీ ప్రథమ వార్షికోత్సవ సభ కమిటీ కార్యదర్శి ఆకిటి రామచంద్రుడు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న 35వ డివిజన్ కార్పొరేటర్ బాబు మాట్లాడుతూ ఏ విధమైన లాభాపేక్ష లేకుండా ప్రజల ఆరోగ్య అభివృద్ధిలో భాగస్వామ్యం అవడం మంచి పరిణామమని అన్నారు. సుమారు రూ.20 లక్షల నిధులతో పార్కు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వారు తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణతో పాటుగా సమాజానికి అవసరమైన సందర్భంలో మానవత్వాన్ని చాటుతూ ఒక కుటుంబంలా ప్రతిఒక్కరూ ఐక్యంగా ముందు కు సాగుతున్న ఈ కమిటీ రాబోయే రోజుల్లో మరింత మంది సభ్యుల పెరుగుదలతో పాటుగా పార్కు సంబంధించిన అభివృద్ధిలో కూడా భాగస్వామ్యం అవ్వాలని ఆకాంక్షించారు. సీపీఐ నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రాంతీయ బేధాలు లేకుండా ఐకమత్యంగా కమిటీ కొనసాగుతూ మరిన్ని మంచి పనులు చేయాలని ఆకాంక్షించారు. సభలో కమిటీ అధ్యక్షులు రఫా ఆడమ్స్, సభ్యులు గుర్రం శ్రీనివాసు, చందోలు శివ, సకల శ్యామ్, సరోజిని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో యోగా ప్రదర్శన

విశాలాంధ్ర-పెదనందిపాడు : ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం యోగా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో పాటు ఆయా గ్రామాల ప్రజలు ఆసక్తిగా పాల్గొన్నారు.

యువతకు చేగువేరా ఆదర్శం

విశాలాంధ్ర-పొన్నూరు : సమసమాజ స్థాపన కోసం క్యూబా దేశ విముక్తి కోసం పోరాడి నేలకొరిగిన ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు అన్నారు. పొన్నూరులో చేగువేరా జయంతి కార్యక్రమం సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీను అధ్యక్షత వహించగా అరేటి మాట్లాడుతూ నేడు సమాజంలో చూస్తున్న అనేక అన్యాయాలను చేగువేరా పోరాటం మార్గంలోనే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. తన పోరాట పటిమ ద్వారా యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. దిలీప్, బాడేసా, దేవా, పి.శ్రీను, ఏఐఎస్ఎఫ్ పొన్నూరు పట్టణ కార్యదర్శి నిమ్మకాయల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం తెనాలి క్యాంప్ కార్యాలయంలో 29మంది లబ్దిదారులకు రూ.41,73,281 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండదండలుగా నిలుస్తామని నియోజకవర్గంలో ఆర్థిక ఇబ్బందులు ఎవరూ పడకూడదని ఆకాంక్షను వెలుబుచ్చారు. లబ్దిదారులు ఈ రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తుందని చెప్పారు.

సీపీఐ వ్యాప్తికి కృషి చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : సీపీఐను నలు దిశల వ్యాపింపచేసేందుకు ప్రతి సీపీఐ కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన బెల్లంకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 23వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు బెల్లంకొండ సీపీఐ మండల మహాసభ బెల్లంకొండలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతీ వరప్రసాద్, జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి భైరాపట్నం రామకృష్ణ, సీపీఐ జిల్లా సహాయ కార్యద ర్శులు కాసా రాం బాబు, షేక్ హుస్సేన్ తదితరులు ప్రసంగిస్తారన్నారు. మండల మహాసభను జయప్రదం చేసేందుకు మండల పరిధిలోని వివిధ గ్రామాల సీపీఐ కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని కోరారు. విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ, మండల సీపీఐ నాయకులు పి.వెంకట్రావు, రాయపాటి జానయ్య పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు చేగువేరా: సీపీఐ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చేగువేరా ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడని సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు అన్నారు. స్థానిక గాంధీనగర్‌లో గల సీపీఐ కార్యాలయంలో చేగువేరా జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వ్యతిరేక సింహ స్వప్నం, పోరాటాల స్ఫూర్తి ప్రదాత చేగువేరా అన్నారు. 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా అనంతరం వైద్య విద్యను అభ్యసించి మోటార్ సైకిల్‌పై ప్రపంచ యాత్ర చేపట్టారని తెలియజేశారు. ఆ యాత్ర ద్వారా పేదరికాన్ని నిర్మూలించాలనే ఒక ఆలోచనతో అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. యువకులు, విద్యార్థులు, ప్రపంచ ప్రజలు చేగువేరా లాంటి గొప్ప విప్లవకారున్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మార్పులు కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దాంట్లో ఏఐఎస్ఎఫ్ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చేగువేరా చూపిన పోరుబాట ద్వారానే పోరాటం నిర్వహిస్తున్నామని తెలిపారు. తెనాలి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికాలాంటి దేశాన్ని సైతం గడగడలాడించిన గొప్ప విప్లవకారుడు చేగువేరా అని, అలాంటి నాయకున్ని ప్రపంచ ప్రజలు ఆదర్శంగా తీసుకొని ఎన్నో పోరాటాలు చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో చేగువేరాను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువకులు, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తెనాలి పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండు శివ, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కుంభ రవితేజ, ఏఐఎస్ఎఫ్ తెనాలి పట్టణ ఉపాధ్యక్షులు తేజ, నాయకులు కోలా శేఖర్, అఖిల్, రాహుల్, అరుణ్, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :
మచిలీపట్నం టౌన్, బాపులపాడు, కోడూరు, గూడూరు, నాగాయలంక, నందివాడ, తోట్లవల్లూరు, ఉంగుటూరు, హనుమాన్ జంక్షన్

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

ఉచిత అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - అవనిగడ్డ : ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏయిమ్స్)హాస్పటల్ మంగళగిరి వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అన్నా క్యాంటీన్ ఏర్పాటు చెయ్యాలని టీడీపీ నేత ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శనివారం ఆయన అవనిగడ్డ మత్స్య భవనం వద్ద విలేఖర్లతో మాట్లాడుతూ రాజధాని అమరావతికి సమీపంలో కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎయిమ్స్ హాస్పటల్ కు రాష్ట్రం లోని మారుమూల సుదూర ప్రాంతాల నుంచి పేద ప్రజలు వైద్య సౌకర్యం కొరకు ప్రతి రోజూ ఒక ఎయ్యి నుంచి పదముడు వందల వరకు వివిధ అనారోగ్య కారణాల రీత్యా ఈ హాస్పటల్ కు వస్తూ, పోతుంటారన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల రిపోర్టులు కొరకు ఒకటి, రెండు రోజులు రోగులు ఆగాల్సి రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నవన్నారు. అలాంటి వారికి వసతి సౌకర్యం కూడా కల్పించాలని నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

విజయవంతంగా కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ



విశాలాంధ్ర - పెడన : పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో ప్రధాన కార్యదర్శి కే టి ఎన్ వి మురళీకృష్ణ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నేటితో 72 రోజులు విజయవంతంగా పూర్తి అయినవి అని వర్షాలు పడే వరకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి పత్రికా ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మార్చి నెలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి నిస్వార్థ సేవలను అందిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ ను అభినం దిస్తూ 9 సంవత్సరములుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

ప్రైవేట్ విద్యా సంస్థలకు తల్లికి వందనం

హర్షం వ్యక్తం చేసిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

విశాలాంధ్ర - పెడన : ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు కూడా తల్లికి వందనం పథకం వర్తింపజేసి ప్రతి విద్యార్థికి 13 ఇవ్వడం పట్ల ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు అనుమకొండ గౌరీ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. సరైన సమయంలో పాఠశాలలు తెరిచే సమయంలో ఇవ్వటం మంచి నిర్ణయం అని, విద్యార్థులు పుస్తకం, యూనిఫామ్, ఫీజుల కొరకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూటమిప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

11వ సారి రక్తదానం చేసిన లాయర్ హేమంత్

విశాలాంధ్ర - గుడివాడ : రక్తదాతల దినోత్సవం సందర్భంగా న్యాయవాది లాయర్ హేమంత్ 11వ రక్తదానం చేశారు. శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 11వ సారి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంతో పోల్చి చూస్తే రక్త దాతలు పెరిగారని, రాన్నున్న రోజుల్లో ఇంకా ప్రజలు ముందుకు రావాలన్నారు.

వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం

విశాలాంధ్ర - గుడివాడ : మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకష్టహర చతుర్ద సందర్భంగా శనివారం అత్యంత వైభవంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో 116 మంది దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర శ్రీలక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు(వాసు) తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి : కలెక్టర్

- కలెక్టర్ లక్ష్మీషా పిలుపు
- రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : సాటి మనిషికి అందించే సాయం ఏదైనా గొప్పదే. అదే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే సాయం అయితే దాని విలువ మరింత పెరుగుతుంది. రక్తదానం కూడా అలాంటి సాయమే అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీషా పేర్కొన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొండపల్లిలోని బీటీపీఎల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేకమంది రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈరోజు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. రక్తం ఇవ్వండి ఆశ కల్పించండి అనే అంశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపునకు స్పందించి ఎన్టీఆర్ జిల్లాలో సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తం ఇచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ వై చైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్టీఆర్ జిల్లాలో జరగకుండా ఉండటానికి రెడ్ క్రాస్ తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల బ్లడ్ నమూనాలు సేకరించి అందుబాటులో ఉంచుతామని, అత్యవసర సమయంలో రెడ్ క్రాస్ ద్వారా రక్తాన్ని అందుబాటులో ఉంచి మనిషి విలువైన ప్రాణాన్ని కాపాడటానికి తమవంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు .దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో బిటిపిఎల్ నుంచి ఆదిత్య కుమార్ వర్మ, వనము లోహిత్, వేణుగోపాల్ స్వరాజ్, రామ్ టేకే హాజరయ్యారు. రెడ్ క్రాస్ సొసైటీ తరఫున చిట్టిబాబు, డాక్టర్ మదన్ హాజరయ్యారు ..ఈ శిబిరంలో 24 మంది బీటీపీఎల్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కనాటారు.

ఇటు ప్రోత్సాహం, అటు నిరుత్సాహం

● ఫలితం దక్కని నరేగా పథకం

విశాలాంధ్ర - విస్సన్నపేట : కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం(నరేగా) ద్వారా అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రంలో పేదల చెంతకు చేరని దుస్థితి నెలకొంటోంది. పేద రైతులకు లబ్ధి చేకూరేలా నరేగా అమలు చేస్తున్న ఉద్యాన పంటల ప్రోత్సాహక పథకంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ప్రధాన ఉద్యాన పంటగా ఉన్న మామిడి రైతుల్లో ఆశలు రేపినా, అందని ద్రాక్షగానే మిగులుతోంది.

నరేగా ఉద్యాన పంటల ప్రోత్సాహ పథకం ద్వారా ఐదు ఎకరాల లోపు చిన్న, సన్నకారు రైతులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం పంట సాగుకు ముందుకొచ్చే రైతుకు పలు ఆదాయ వనరులతో చేయూతనివ్వాల్సి ఉంది. మొక్క కొనుగోలు చేసినందుకు, నాటినందుకు, నీరు పెట్టినందుకు, సంరక్షించినందుకు సుమారు మూడేళ్ల పాటు వారికి ఆదాయం అందించాల్సి ఉండగా, గత ఏడాది నుంచి సాగు చేస్తున్న రైతులకు చెల్లించాల్సిన నగదు నేటికీ జమ చేయకపోవటంతో నిరుత్సాహం మిగుల్చుతోంది. ఈ ఏడాది ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా సుమారు 12వేల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగును ప్రారంభింపజేయాలని లక్ష్యంగా నిర్ణయిం చగా, జిల్లాలోనే అత్యధికస్థాయిలో విస్సన్నపేట మండలంలోనే కనీసం 500 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంటల సాగు లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్నారు. గత ఏడాది విస్సన్నపేట మండలంలో 300 ఎక రాల విస్తీర్ణంలో ఈ పథకం అమలు చేపట్టగా, పెద్ద సంఖ్యలో మామిడి సాగుకు రైతులు ముందు కొచ్చారు. అప్పటి రైతులకు పథకం ఫలితాలు అందకపోవటంతో, ఈ ఏడాది ఏర్పాటు చేసుకున్న 500 ఎకరాల సాగు లక్ష్యం నీరుగారే పరిస్థితి కనిపిస్తోంది.

ఏమిటీ పథకం...

ఐదు ఎకరాలు లోపు వ్యవసాయ భూమి ఉన్న సన్న, చిన్నకారు, పేద రైతులు ఉద్యాన పంటలు సాగు చేసుకునేందుకు ముందుకొస్తే, వారికి నరేగా నిధుల ద్వారా ప్రభుత్వం చేయూతనివ్వనున్నామని ప్రకటించింది. పథకంలో లబ్ధి కోరుతూ గత ఏడాది ముందుకొచ్చిన రైతులకు మామిడి మొక్కలు కొనుగోలు చేసేందుకు ఒక్కొక్క మొక్కకు రూ.45లు అందించటంతోపాటు, ఈ మొక్క నాటేందుకు రూ. 170లు, ప్రతి రోజూ నీరు పోసినందుకు రోజుకు రూ.16.40లు, సంరక్షించినందుకు మరో రూ.16లు సదరు రైతు ఖాతాకు కూలీ నగదుగా జమ చేయాల్సి ఉంది. వీటితోపాటు మొక్కలకు అవసరమైన ఎరువులు, పురుగుమందుల కొనుగోలు నిమిత్తం అయ్యే ఖర్చుగా ఏడాదికి ఒక్కొక్క మొక్కకు రూ.25లు అందించాల్సి ఉంటుంది. ఇలా మొక్క పెరిగి, ఫలసాయంతో రైతుకు ఆదాయం సమకూరే వరకు అనగా సుమారు మూడు సంవత్సరాలు(30 నెలలు) ప్రభుత్వం సదరు కూలీగా ఉన్న రైతును ఆదు కోవలసి ఉంది. పథకంపై ఆకర్షితులై గత ఏడాది ముందుకొచ్చి పథకంలో లబ్ధిదారులుగా చేరిన కొందరు పేద రైతులకు మొక్కల కొనుగోలు నిమిత్తం నగదు జమ చేశారు. దీంతో ఆశపడిన మరికొందరు రైతులు ఉత్సాహం చూపారు. తొలినాళ్లలో మొక్కల కొనుగోలు నగదు పొందిన రైతులకు అంతటితోనే నగదు చెల్లింపు నిలిచిపోగా, తరువాతి కాలంలో మొక్కలు కొన్న రైతులకు ఇందుకు అయిన వ్యయం కూడా జమ కాలేదు. నాడు లబ్ధిదారులుగా చేరిన రైతులు తమకు ప్రభుత్వం చెల్లించాల్సిన నగదు కోసం ఎదురుచూపులు చూస్తుండగా, ఈ ఏడాది మరోమారు పేద రైతులను ఎంపిక చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మామిడి సాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం కాస్తా, రైతులకు నిరుత్సాహాన్ని మిగుల్చు తుండటంతో ఈ ఏడాది ఏ మేరకు రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ముందుకొస్తారో వేచి చూడాల్సి ఉంది.

సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న

జూనియర్ కాలేజీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో శనివారం 11:00 గంటలకు విజ యవాడలో స్పెన్సర్ సూపర్ మార్కెట్ పైన ఉన్నటువంటి బన్సల్ క్లాసెస్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా అక్రమంగా తరగతులు నిర్వహిస్తు న్నారని కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ నాయకత్వం ధర్నా చేశారు.ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు కోచింగ్ సెంటర్ల పేరుతో ఇష్టా రాజ్యంగా విద్యాశాఖ అధికారులు జారీ చేసిన నిబంధనలను ఒక్కటంటే ఒక్కటి కూడా పాటించటం లేదన్నారు. విద్యార్థుల మానసిక ఒత్తిడికి గురైతున్నారా లేదా అన్నది పట్టించుకోకుండా కాసులే ముఖ్యము అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇటువంటి కళాశాలలో పైన విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చర్యలు తీసుకోలేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కార్యదర్శి సాదిక్ బాబు ,ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కార్తీక్ ,విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రంజిత్, జగదీష్ నాయకులు దీపక్ ,చరణ్, ప్రిన్స్, అభి తదితరులు పాల్గొన్నారు.